# వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
శనివారం 05 ఆగస్టు 2023


## నిధుల కొరతతో నాడు-నేడు కింద ఆగిన పాఠశాలలు



**రామాపురం ఆగస్టు 4, ప్రభాతవార్త**

మండలంలోని సరస్వతి పల్లె పంచాయతీ హరిజన వాడలో నాడు- నేడు కింద మంజూరైన పాఠశాల అభివృద్ధి పనులు నిధుల కొరతతో పాఠశాల అభివృద్ధి పనులు ఆగి పోయాయని గ్రామస్తులు వాపోతున్నారు నాడు- నేడు కిం ద సరస్వతి పల్లి హరిజనవాడకు చెందిన పాఠశాలకు రూ. 25 లక్షలతో నిధులు మంజూరు అయ్యాయి. మంజూరైన నిధులతో పాఠశాల భవనాల మరమ్మతులు నిర్మాణం చేపట్టారు. అలాగే మరుగుదొడ్డి పనులు కూడా చేపట్టారు. పాఠశాలలో చేతులు శుభ్రపరచకోవడానికి వాష్ బేసిన్లు. నీళ్ల ట్యాబులు నిర్మించారు. పాఠశాల పైభాగంలో నీటికో నీటి వసతి కోసం మూడు ట్యాంకులను ఏర్పాటు చేశారు. ప్రహరీ గోడ నిర్మాణం కూడా పునాది వరకే ఆగిపోయింది. నిధులు లేకపోవడంతో పనులు ఆగిపోయాయనీ గ్రామస్తులు తెలిపారు. ఈ పాఠశాలలో 43 మంది విద్యార్థులు ఇద్దరు ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నారు. పాఠశాల భవనం మరమతు పనులు పూర్తి కాకపోవడముతోను ప్రహరీ నిర్మాణం పూర్తి కాకపోవడంతో. సాయంత్రం. రాత్రి వేళలో పాఠశాలలో (మిగతా IIIవ పేజీలో)

## రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో
## పుంగనూరుకు తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు



**రాయచోటి, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

రాయచోటి నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం తన అనుచరులతో పుంగనూరుకు తరలి వెళ్లారు పుంగనూరు బ్రాంచ్ కెనాల్ పరిశీలనకు వస్తున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించినట్లు తెలిసింది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నియోజవర్గంలోని కార్యకర్తలకు భరోసా ఇవ్వాలని చంద్రబాబు నాయుడు సూచించారు రాంప్రసాద్ రెడ్డి మరియు అనుచరులు భారీగా వాహనాల తరలి వెళ్లారు.

# రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోంది

### వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి - మొలకలచెరువులో చంద్రబాబునాయుడు



మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

**మదనపల్లె(ములకలచెరువు), ఆగస్టు 4 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోందని, ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అన్నమయ్యజిల్లాలోని తంబళ్లపల్లె నియోజకవర్గం మొలకలచెరువు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మొలకలచెరువు బస్టాండులో ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో దోపిడి, అవినీతి పాలన సాగుతోందని ఎద్దేవా చేశారు. రాయలసీమ ప్రాంతంలో ఎక్కడా లేని విధంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో దోపిడి పాలన సాగుతోందన్నారు. ఈ దోపిడి పాలనను ప్రజలు ఎండగట్టాలన్నారు. త్వరలోనే వైసిపి ప్రభుత్వం ఇంటికి పోవడం ఖాయమన్నారు. హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టి రామారావు హాయంలోనే పురుడుపోసుకొందన్నారు. ఈ ప్రాంత ప్రజలకు తాగు, సాగునీరు ఇచ్చేందుకు అప్పట్లోనే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్వర్యం చేసిందన్నారు. తంబళ్ళపల్లె నియోజకవర్గంలో వైకాపా ఎమ్మెల్యే పనితీరుపై ఎండగట్టారు. చంద్రబాబునాయుడు స్థానిక ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేయడం వల్ల కురబలకోట మండలం అంగళ్ళులో వైకాపా నాయకులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసనలు వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున అంగళ్ళుకు చేరుకొని రోడ్డుపై బైఠాయించి చంద్రబాబు గో బ్యాక్ అంటూ నిరసనలు వ్యక్తం చేశారు. కొద్దిసేపు అంగళ్ళులో ఉద్రిక్తత పరిస్తితి నెలకొంది. పోలీసులు వైకాపా నాయకుల నిరసనలను చెదరగొట్టే సమయంలో టిడిపి, వైకాపాల మద్య పెద్ద ఎత్తున ఘర్షణ నెలకొంది. ఈ ఘర్షణలో టిడిపి, వైకాపా కార్యకర్తలు గాయాలకు గురయ్యారు. చంద్రబాబు నాయుడు అంగళ్ళు పర్యటనలో ఆయన కాన్వాయ్‌పై కూడా రాళ్ళదాడి చేశారు. వైకాపా కార్యకర్తల నిరసనలను అదుపు చేయడంలో పోలీసులు విఫలం చెందారంటూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్రంగా పోలీసులపై మండిపడ్డారు. పోలీస్ యూనిఫామ్ తీసివేసి వైకాపా ఖండువాలు కప్పుకోవాలంటూ వారిపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు పర్యటనలో ఎంపి అభ్యర్థి గంటా నరహరి, మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి, తంబళ్ళపల్లె మాజీ ఎమ్మెల్యే జి.శంకర్‌యాదవ్, మదనపల్లె మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహన్‌బాషా, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, రాష్ట్ర మైనార్టీ నాయకురాలు పర్వీన్‌తాజ్, బిసిసెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి సురేంద్రయాదవ్, పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అద్యాపకురాలు రుక్సానా హత్యకేసులో నిందితులు అరెస్టు


నిందితులను అరెస్టు చూపుతున్న ఎస్పీ

**మదనపల్లెక్రైం, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

మదనపల్లె పట్టణంలో ప్రైవేటు కళాశాలకు చెందిన అధ్యాపకురాలు రుక్సానా హత్యకేసులో ముగ్గురు నిందితులను ఎస్.ప్యారేజాన్(27), ఎస్.సులేమాన్(21), ఎస్. అహ్మద్ (21)లను అరెస్టు చేసినట్లు అన్నమయ్య జిల్లా ఎస్పీ గంగాధర్‌రావు శుక్రవారం తెలిపారు. ఎస్పీ కథనం మేరకు పట్టణంలోని వేంకటేశ్వరపురంకు చెందిన గౌస్‌పీర్ కుమార్తె ఆయేషాకు పెళ్ళి జరిగింది. అయితే సదరు ఖదీర్‌కు ఇది వరకే వైఎస్ఆర్ కాలనీకి చెందిన మహమ్మద్ ఆలీ కుమార్తె రుక్సానాతో 2017లో వివాహం జరిగింది. ఆయేషాను మోసం చేసిపెళ్ళి చేసుకొన్నాడని ఆయేషా ఖదీర్‌పై, అతని మొదటిభార్య రుక్సానాపై కుటుంబసభ్యులపై పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేసుకొన్నారు. ఈ మేరకు ఆయేషా పుట్టింలో ఉండడంతో అధి భరించలేని ఆయేషా ఇద్దరు అన్నదమ్ములు ప్యారేజాన్, సులేమాన్, అతని స్నేహితుడు అహ్మద్‌లు పథకం ప్రకారం రుక్సానా కదికలను పసిగట్టి గురువారం సాయంత్రం కళాశాలనుంచి ఇంటికి వస్తుండగా సిద్దార్థ కళాశాల రోడ్డులో అడ్డగించి కత్తులతో ఆమె మెడపై పొడిచి చంపినారు. వారు రుక్సానాను హత్య చేశారు. వెంటనే పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించి పక్కనే ఉన్న సిసి పుటేజీలు ఆధారంగా నిందితులను, ఉపయోగించిన కత్తులు, మోటార్ వాహనాలు స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్పీ వెల్లడించారు. హత్యకేసును చేదించిన మదనపల్లె సిఐలు మురళీక్రిష్ణ, మహబూబ్‌బాషా, ములకలచెరువు సిఐ సాధిక్, ఎస్ఐలను ఎస్పీ అభినందించారు.

## నవరత్నాలు కార్యక్రమంతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫథకాలు
### ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాష



**కడప కార్పొరేషన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న నవరత్నాలు కార్యక్రమంలో ప్రతి గడపకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందించడం జరుగుతోందని ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. శుక్రవారం స్థానిక 45/2 డివిజన్ కార్పొరేటర్ గుత్తిరెడ్డి అంకమ్మ (జి.శ్రీనివాసులు రెడ్డి) ఆధ్వర్యంలో ఊటుకూరు సచివాలయం-3 పరిధిలోని భగత్ సింగ్ నగర్, మారెమ్మ గుడి ప్రాంతంలోని పలు వీధులు, ప్రాంతాలలో గడప గడపకూ మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. 94 వ రోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా ఉప ముఖ్యమంత్రికి అభిమానులు, మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని ఉపముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల, మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు కార్పొరేటర్ శ్రీమతి గుత్తిరెడ్డి అంకమ్మ (జి.శ్రీనివాసులు రెడ్డి), మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ బంగారు నాగయ్య, వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, బాలస్వామిరెడ్డి, పవర్ అల్తాఫ్, వైకాపా నాయకులు అల్లాహ్ బకాష్, నారపురెడ్డి సుబ్బారెడ్డి, ఎన్ఆర్ఐ తోట కృష్ణ, అహమ్మద్, హాజరత్ పీరాన్ మున్నా, మహమ్మద్, నగర కార్పొరేటర్లు సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై రాళ్ళదాడి

### దాడిలో గాయపడ్డ ఇరుపార్టీల కార్యకర్తలు, పోలీసులు - టిడిపి, వైకాపా బాహాబాహి - పోలీసుల లాఠీచార్జ్
### పోలీసులపై విరుచుకుపడ్డ చంద్రబాబునాయుడు - అంగళ్ళులో వైకాపా రాస్తారోకో

**కురబలకోట, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

రాయలసీమ ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా శుక్రవారం అన్నమయ్య జిల్లా కురబలకోట మండలం అంగళ్ళుకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు కాన్వాయ్‌ని అడ్డుకునేందుకు వైకాపా కార్యకర్తలు అంగళ్ళు బస్టాండుకు చేరుకొన్నారు. అక్కడ చంద్రబాబునాయుడు రాయలసీమ ద్రోహి గోబ్యాక్, గోబ్యాక్ అంటూ రాస్తారోకో చేశారు. చంద్రబాబునాయుడు వచ్చేంతవరకు వైకాపా కార్యకర్తలు అక్కడే నినాదాలు చేశారు. అనంతరం చంద్రబాబునాయుడు కాన్వాయ్ వస్తుండడంతో టిడిపి కార్యకర్తలు అంగళ్ళు బస్టాండుకు చేరుకోవడంతో పరస్పరం నినాదాలు చేసుకొన్నారు. ఇరుపార్టీల కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడడంతో దీంతో ఉద్రక్తితగా మారడంతో పోలీసులు ఇరువర్గాల వారిని చెదరగొట్టేందుకు లాఠీచార్జ్ చేశారు. పోలీసులకు సాధ్యం కాలేదు వైకాపా టిడిపి కార్యకర్తలు రాళ్ళు, చెప్పులు, కర్రలతో పరస్పరం దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో కార్యకర్తలతో పాటు పోలీసులు కూడా గాయపడ్డారు. చంద్రబాబునాయుడు రాకతో టిడిపి కార్యకర్తలు మూకుమ్మడిగా రెచ్చిపోయి వైకాపా కార్యకర్తలపై ప్రతిదాడికి పాల్పడడంతో వారిని చెదరగొట్టేశారు. చంద్రబాబు కాన్వాయ్‌పై విసిరారు. పోలీసుల తీరును చంద్రబాబు ఘాటుగా హెచ్చరించారు. ఈ దాడుల్లో వైసిపికి చెందిన మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖరెడ్డి, లోకనాథ్, అర్జున్‌రెడ్డి, కన్నెమడుగు ఎంపిటిసి మహేష్‌లతో పాటు పదిమంది గాయపడ్డారు. అదే విధంగా టిడిపికి చెందిన నరసింహులు, లక్ష్మన్న, రామాంజులు, ఆదవలి, మరో నలుగురు గాయపడినట్లు ఆయా పార్టీల నాయకులు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ప్రచారరథం, మరో కార్యకర్తకు చెందిన కారు, మరో ఇద్దరి కార్ల అద్దాలను ధ్వంసం చేశారు.గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. పోలీసులు కూడా స్వల్పగాయాలు అయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అంగళ్ళులో ఇరుపార్టీల నాయకులు, కార్యకర్తలు ఘర్షణ పడడంతో స్థానికులు భయాందోళనలు చెందారు. వైసిపి నాయకులు చంద్రబాబు కాన్వాయ్ వెంట వచ్చిన కార్లను అడ్డుకొని రాస్తారోకో చేశారు. టిడిపి అల్లరిమూకలు దాడిచేయడంతో గాయాలు అయ్యాయని కేసులు బనాయించాలని చంద్రబాబు డౌన్, డౌన్ సీమద్రోహి అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో కడప, అనంతపురం, మదనపల్లె మార్గాల్లో వాహనాలు బారులుతీరి ఆగిపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా అంగళ్ళుకు చంద్రబాబునాయుడు విచ్చేయడంతో కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్రసంగించాలంటూ పట్టుపడడంతో చంద్రబాబు మాట్లాడుతూ తాను ప్రాజెక్టుల సందర్శనకు వెలుతుంటే మార్గమద్యంలో వైకాపా అల్లరిమూకలు అడ్డగించడం తగదన్నారు. పోలీసుల నిర్లక్ష్యం వల్లే వైకాపా కార్యకర్తలు రాళ్ళదాడి చేశారని వారిపై మండిపడ్డారు. పోలీస్ యూనిఫామ్ తీసివేసి వైకాపా కండువాలు కప్పుకోవాలంటూ వారిపై విరుచుకుపడ్డారు. వైకాపా ప్రభుత్వం దౌర్జన్యాలకు చమరగీతం పాడుతామంటూ ఆవేశంగా వారిపై మాట్లాడారు. వైకాపా దౌర్జన్య, రాక్షస పాలనకు ప్రజలే త్వరలో తగిన బుద్ది చెబుతారన్నారు. కార్యకర్తలను కాపాడుకొంటానని బరోసా ఇచ్చారు. ఆయన వెంట పలమనేరు మాజీ ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి, పులివర్తినాని, జి.శంకర్‌యాదవ్, దొమ్మలపాటి రమేష్, డిఆర్. తులసీప్రసాద్, నల్లారికిషోర్‌కుమార్‌రెడ్డి, గంటా నరహరి తదితరులు ఉన్నారు.


అంగళ్ళులో బారులు తీరిన వాహనాలు, అల్లరి మూకలతో వాదిస్తున్న డిఎస్‌పి


గాయపడిన కార్యకర్తలు, దెబ్బతిన్న రథం, అంగళ్ళులో రాస్తారోకో చేస్తున్న వైసిపి నాయకులు

## సంక్షేమాభివృద్ధిలో సిఎం జగన్ సరికొత్త అడుగులు
### - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**చిన్నమండెం, ఆగస్టు 04ప్రభాతవార్త:**

మండలంలోని చాకిబండ గ్రామంలో రెండవ రోజు నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శుక్రవారం జడ్పీ మాజీ వైస్ చైర్మెన్ దేవనాథరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని బలిజపల్లె, కుమ్మరపల్లె, వర్దన్నగారిపల్లె, సగిలివాండ్లపల్లె, కురవపల్లెలతో శ్రీకాంత్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, సమస్యలపై ఆరా తీస్తూ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టో లో జగన్ ఇచ్చిన హామీల ను 98 శాతానికి పైగా అమలుచేయడంతో ప్రతి ఇంటా సంక్షేమ బావుటా ఎగురుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీరా ములు, మాజీ ఎంపిటిసి వెంకట్రామిరెడ్డి, వైసిపి నాయకులు మహమ్మద్, షరీఫ్, బుడ్డ శ్రీను, మాజీ సర్పంచ్‌లు వెంక టేశ్వర్లు, అమ్మాజీ, జమరామిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సర ్పంచ్ న జీర్ ఆహామధు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రాభివృద్ధి తెలుగుదేశంతోనే సాధ్యం
### మైదుకూరు టిడిపి ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్



**ఖాజీపేట, ఆగస్టు 4, ప్రభాతవార్త :**

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి, అన్నీ వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానివ్వటం తెలుగుదేశంతోనే సాధ్యమని మైదుకూరు టిడిపి ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఖాజీపేట మండలం కొత్తపేట గ్రామంలో పుట్టా సుధాకర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా అవినీతి చక్రవర్తి పరిపాలనలో యదారాజా తథాప్రజా అన్నట్లు అవినీతి ముఖ్యమంత్రి మాదిరిగానే శాసనసభ్యులు సైతం అవినీతిలో, అక్రమాలల్లో పెట్రేగిపోతున్నారని మన మైదుకూరు శాసనసభ్యులు అవినీతి అభివృద్ధిలో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం ప్రవేశపెట్టిన మినీమేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి కింద నెలకు రూ 3 వేలు, మహాశక్తి ఆడబిడ్డ నిధి పథకం పేరుతో 18 నుండి 59 సం..లు ఉన్న మహిళలకు ప్రతీ నెల రూ.15 వందలు, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్ల లు చదువుతున్న ప్రతీ ఒక్కరికి రూ.15 వేలు, దీపం పథకం పేరుతో ఉచితంగా యేటా ఒక కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు, అక్క చెల్లెమ్మలందరికి ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ప్రజలకి వివరించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, మండల ఐటీడీపీ అధ్యక్షుడు పాపన మల్లికార్జున్ రెడ్డి, దాసరి శ్రీనివాసులు, తుట్టే రాము యాదవ్, గోవిందు సుబ్బయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## రాయలసీమకు చంద్రబాబు ఒరగబెట్టిందేమి లేదు
### రక్త సంబంధాలపై మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదు
### ఎమ్మెల్యే రాచమల్లుల శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాయలసీమకు చేసిన అభివృద్ధి ఏమిటో స్పష్టం చేయాలని, రక్తసంబంధాలపై మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండపడ్డారు శుక్రవారం స్థానిక గాంధీ పార్కులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు పులివెందుల పర్యటనలో భాగంగా చేసిన వ్యాఖ్యలపై ఆయన విరుచుకుపడ్డారు. ప్రజలకు మేలు చేసేందుకు కాదని కేవలం అధికార దాహం కోసమే అతిభ్రమించి వైసిపి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు మాజీ మంత్రి వైయస్ వివేక హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డి కుటుంబం పై నిందలు మోపడం చంద్రబాబుకు తగదన్నారు సొంత మామ ఎన్టీఆర్ నే వెన్నుపోటు పొడిచి వారి కుటుంబ సభ్యులను తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వర రావు, సోదరుడు రామ్మూర్తి నాయుడును అనగదొక్కిన చంద్రబాబుకు రక్త సంబంధాలపై మాట్లాడే అర్హత ఎక్కడిది అని నిలదీశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా రాయలసీమకు ముఖ్యంగా కడప జిల్లాకు ఏం ఒరగబెట్టావు చంద్రబాబు అని దుయ్యబట్టారు. చెప్పుకోదగ్గ అభివృద్ధి ఒక్కటైనా చూపించగలవా అని విరుచుకుపడ్డారు. రాష్ట్ర ప్రజలకు చేసిన మేలు జరుపుకోవాలని స్థితిలో ఉంటూ అధికారమిస్తే చేసే మోసపూరిత వాగ్దానాలను చెప్పడం హాస్యాస్పదమన్నారు. 2014 ఎన్నికలలో ఇచ్చిన హామీలు సాగునీటి ప్రాజెక్టులు సంక్షేమ పథకాలు రైతు రుణమాఫీ డ్వాక్రా రుణమాఫీ ఇంటికో ఉద్యోగం తాకట్టు పెట్టిన బంగారం విడిపిస్తానని ప్రజలకు మోసం చేయలేదా అని ప్రశ్నించారు తిరిగి ఎన్నికల వచ్చేసరికి అదే వాగ్దానాలను సూపర్ సిక్స్ పేరుతో మభ్యపెట్టే ప్రయత్నం చంద్రబాబు చేయడం సిగ్గుచేటు అన్నారు. కేవలం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై కక్ష సాధింపు విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కడప జిల్లా కు టిడిపి చేసిన అభివృద్ధి వైసిపి చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అని రాష్ట్ర టిడిపి నాయకులకు ఆయన సవాల్ విసిరారు. ఎందరో మహానుభావులను కన్నా కడప జిల్లా గడ్డ చంద్రబాబు లాంటి నక్కలను కనలేదని కాబట్టి ఈ జిల్లాలో ఉండే అర్హత చంద్రబాబుకు లేదని విమర్శించారు ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి గోపవరం ఉప సర్పంచ్ బీరం రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర చరిత్రలో జగనన్న సురక్ష సువర్ణ అధ్యాయం
### ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులకు అందని పథకాలను మరలా అందించేందుకు ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష పథకం విజయవంతమైందని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కోట్లాది మందికి అర్హులకు అందాల్సిన పథకాలు అందకుండా ఉన్న నేపథ్యంలో మరలా ఇంటింటికి వెళ్లి అర్హుల జాబితాలో ప్రభుత్వ పథకాలను అందజేయడంలో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష సఫలీకృతం అయ్యిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు రాయలసీమలో ప్రాజెక్టుల విషయంలో లొల్లి చేసి తానేదో చేసినట్లు రాయలసీమ వాసులకు చుక్కలు చూపిస్తున్నారని, వారిని నమ్మే పరిస్థితిలో రాయలసీమవారు నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. ముఖ్యంగా పోతిరెడ్డిపాడు ద్వారా మంచినీటి పథకాన్ని రైతుల కోసం, ప్రజల కోసం అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చేపడితే మరలా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిలు కృషి చేసిన విషయం విధితమేనన్నారు. అదేవిధంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో దాదాపు 70 వేల ఇళ్లల్లో జగనన్న పథకాలు అమలు అయ్యాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సుధాకర్‌రాజు, బుల్లెట్ శివ, రమణారెడ్డి, రమేష్, బత్తల సుబ్రమణ్యం, మల్లు క్రిష్ణారెడ్డి, వైసిపికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను తీర్చుటకే
## గడప గడప కార్యక్రమం : ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

వార్త IVవ పేజీలో

## చలో తిరుపతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



ఈనెల 7వ తేదీ తిరుపతిలో జరిగే జాతీయ బీసీ మహాసభను విజయ వంతం చేయాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బంగారు నాగయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద నాగరాజు తెలిపారు. శుక్రవారం స్థానిక పాత రిమ్స్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ తిరుపతిలోని టౌన్ క్లబ్ సర్కిల్ మహతి ఆడిటోరియంలో జాతీయ బీసీ మహాసభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహాసభకు జాతీయ బీసీ నాయకులు రాష్ట్ర బీసీ నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభలో బీసీల జనగణన కేంద్రం వెంటనే చేపట్టాలని, చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని, బీసీలపై రుద్దిన క్రిమిలేయర్‌ను వెంటనే కేంద్రం రద్దు చేయాలని, బీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని తదితర అంశాలపై సభ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారు సుంకేసుల ఖాదర్ బాషా, జిల్లా మహిళా అధ్యక్షురాలు నారాయణమ్మ, రాష్ట్ర కార్యదర్శి తొర్రివేముల జయశ్రీ, జిల్లా గౌరవాధ్యక్షులు పి.గురుస్వామి, రాష్ట్ర కార్యదర్శి గువ్వల మధుసూదన్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు కల్యాణ్ సుదాకర్, పస్తం అంజి, ఆర్.మునిరత్నం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనల్లో నాణ్యత ముఖ్యం

### వైవీయూ ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ వెల్లడి

**వైవీయూ ఆగస్టు 4, ప్రభాతవార్త**



అత్యున్నత ప్రమాణాలు, లోతైన అధ్యయనం కలిగిన పరిశోధన చేసిన స్కాలర్లకే డాక్టరేట్లు అందాలి. యుజిసి మార్గదర్శకాలు కచ్చితంగా అమలు పరచాలి అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ అన్నారు. విశ్వవిద్యాలయంలో కుల సచివులు ఆచార్య వైపి వెంకట సుబ్బయ్యతో కలిసి రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సంచాలకులు ఆచార్య పి.చంద్ర ఓబుల రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ విశ్వవిద్యాలయంలో పరిశోధనకు అత్యంత అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పరిశోధనలో నాణ్యత ప్రమాణాలను పెంచేందుకు విశ్వవిద్యాలయంలో శాఖల వారీగా రీసెర్చ్ క్లబ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ అకడమిక్ రెగ్యులేషన్స్ - 2022 ప్రకారం పరిశోధన విధానంలో అత్యున్నత మార్పులు తెచ్చారని తెలిపారు. పీహెచ్డీలో కొత్తగా ప్రవేశాలు పొందే వారికి 12 క్రెడిట్ పాయింట్స్ ఉండాలని నిర్ణయించాలని చెప్పారు. స్కాలర్లు ప్రతినెలకోసారి వారు చేస్తున్న పరిశోధనలు వస్తున్న ఆవిష్కరణల గురించి చెప్పా ల్సిన బాధ్యతను ఈ నిబంధనలో పొందుపరిచారు. రీసెర్చ్ మెథ డాలజీ , రీసెర్చ్ పబ్లికేషన్స్, రీసెర్చ్ టైటిల్ ఎంపిక ఇలా ప్రతి అంశానికి క్రెడిట్ లు నిర్ణయించారని చెప్పారు. క్రెడిట్ లు పొంది, పిహెచ్డి నివేదిక వారికే డాక్టర్ లభి స్తుంది అన్నారు. డీన్లు, బిఓఎస్ చైర్మన్లు, పరిశోధక గైడ్లు ప్రతి ఒక్కరూ పరిశోధన విలువలకు ప్రాధాన్యతనిస్తూ పరిశోధక పత్రాలు ప్రామాణిక జర్నల్స్ లో ప్రచురితం అయ్యే లా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు ఎస్ రఘునాథరెడ్డి, ఉప ప్రధానాచార్యులు టి శ్రీనివాస్, డీన్‌లు ఆచార్య దాము, ఆచార్య పద్మ, వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య రమణయ్య, ఐ క్యు ఏసి సంచాలకులు డాక్టర్ సుబ్రహ్మణ్యం శర్మ, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్లు పాల్గొన్నారు.

## చామంతి తోటలో తోటబడి కార్యక్రమం

**పెండ్లిమర్రి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలంలోని తుమ్మలూరు పంచాయతీలో శుక్రవారం చామంతి తోటలో తోటబడి కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని అనేక గ్రామాల్లో చామంతి సాగు చేస్తుండడంతో హెచ్‌వో సింధూరి రైతులకు మెళకువలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు పసుపు రంగులోకి మారి వాలిపోతాయని తెగులు సోకిన మొక్కలు ఎదుగుదల లేకుండా అలానే ఉంటాయని మొగ్గలు ఏర్పడవని వేర్లు కాండం రంగు మారతాయన్నారు. ఈ మొక్క లక్షణాల వేరు కుళ్లు లక్షణాలను పోలి ఉంటాయని సూచించారు. వేసవిలో లోదుక్కులు చేసుకోవాలి పంట మార్పిడి కచ్చితంగా చేసుకున్నట్లయితే ఈ తెగులును చాలా వరకు అరికట్టవచ్చన్నారు నేలలో ఉదజని సూచిక 6.5 నుంచి 7 ఉండేలా చూసుకోవాలని తెగులును సమర్థవంతంగా అరికట్టడానికి సాఫ్ 2 గ్రాములు లీటరు నీటికి లేదా అమిస్టార్ టాప్ ఒక ఎంఎల్ లీటరు నీటికి లేదా తింపోనేట్ మేత్లీ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసు కోవాలన్నారు. పలు మందుల పిచికారి గురించి వివరించారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## మొరుసు కాపుల సంక్షేమానికి అంకితమవుతా

### – ప్రముఖ పారిశ్రామికవేత్త జయచంద్రారెడ్డి

**తంబళ్లపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మొరుసుకాపుల సంక్షేమానికి కాపు కాస్తు సదా అంకితం అవుతానని మొరుసు కాపుల సంఘం అధినేత ప్రముఖ పారిశ్రా మికవేత్త దాసిరిపల్లి జయచంద్రారెడ్డి సౌతాఫ్రికా నుంచి ఫోన్లో మొరుపు కాసుపుల బాధితులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన ప్రతినిధులుగా మొరుసు కాపు సంఘం సభ్యులు తంబళ్లపల్లె మండలంలోని విధి వక్రీకరించి కుటుంబ పెద్దలను పోగొట్టుకొని ఆశ్రయం కోల్పోయిన కుటుంబాలను ఆయన పరామర్శించి వారికి నేనున్నానంటూ భరోసా ఇచ్చి ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని కోసు వారిపల్లెకు చెందిన తరుగు శివారెడ్డి, జనార్ధనరెడ్డి, డా.వెంకట రమణారెడ్డి సూచనల మేరకు పంచాయతీలో ఉన్న నల్ల తిమ్మిరెడ్డి గారిపల్లెకు చెందిన శంకర్‌రెడ్డి ఆర్థిక సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆయన బార్య నవనీతమ్మకు పిల్లల చదువు కోసం రూ.10వేలు, అదే మండ లానికి చెందిన మరో ఇరువురు బాధితులకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. మొరుసుకాపు రైతన్నలు ఆర్థిక ఇబ్బందులతో నేటికీ వారు పడే బాధలు క్షేత్రస్థాయిలో చూసి నా మనసు చెలించిందని భవి ష్యత్తులో వారికి ఎలాంటి కష్ట నష్టాలు రాకుండా చూడడానికి మొరుసు కాపు సంఘం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆయన వెంట మార్కొరి ఆంజనేయరెడ్డి, బత్తిని నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, మార్కిరి వారిపల్లి రెడ్డప్పరెడ్డి, మంత్రి గిరిధర్‌రెడ్డి, మామిడి గుంపుల ప్రభాకర్, శంకర్‌రెడ్డి కేశవ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, రాజవేఖర్‌రెడ్డి, గంగుల్‌రెడ్డి, రమణారెడ్డి, కలిపివారిపల్లి నరసింహారెడ్డి, కుక్కరాజుపల్లి భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## తల్లి పాలతోనే బిడ్డ ఆరోగ్యం..

**కడప కార్పొరేషన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతారని చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.నాగార్జున్‌రెడ్డి, డా.శిరీష పేర్కొన్నారు. నగరంలోని చెన్నై చిల్డ్రన్స్ హాస్పిటల్లో శుక్రవారం ప్రపంచ చిన్నపిల్లల దినోత్సవం సందర్భంగా పురిటి పిల్లల తల్లులకు, తల్లిపాలు, ముర్రుపాల వలన పిల్లలకు కలిగే ప్రయోజనాలపై నాటకం రూపంలో ప్రదర్శించారు. బిడ్డను ప్రసవించిన అనంతరం ముర్రుపాలను బిడ్డకు ఇవ్వాలని, ముర్రుపాలు రోగనిరోధక శక్తి కలిగి ఉంటుందని, నెలలు నిండిన మహిళలకు ముర్రుపాలపై అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు ఎటువంటి ద్రవ ఆహారం ఇవ్వకూడదని, తల్లి పాలే సరిపోతాయన్నారు. ఉద్యోగ నిర్వహణలో ఉన్న వారికి తల్లిపాలను నిలువ ఉంచడం, పిల్లలకు పాలు ఎలా పట్టాలి, పిల్లలకు పాలిచ్చే తల్లులు అనా రోగ్యాలకు గురి కాకుండా తీసు కోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పించడంతో పాటు పురిటి పిల్లలు ఆకలితో ఏడ్చే ఏడుపు, అనారోగ్యంతో ఏడుపు వ్యత్యాసాన్ని తెలియపరిచారు. పలు సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో పురిటి బిడ్డల తల్లులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుపై రాయచోటి కాంగ్రెస్ నాయకులు హర్షం

**రాయచోటి టౌన్ ఆగస్టు 4, ప్రభాతవార్త**



రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్ష పై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం హర్షణీయమని రాయచోటి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ సీఎల్పీ అన్నారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ తీర్పు మోడీ అమిత్ షాలకు చంపపెట్టు లాంటిదని అన్నారు. ఇప్పటికైనా బిజెపి కక్ష రాజకీయాలు మానుకోవాలని రాహుల్ గాంధీ ఎంపీగా కొనసాగుతారని త్వరలో భారత ప్రధాని అవుతారని రాజ్యాంగాన్ని పరిరక్షిస్తారని ఆయన దుష్యం చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్లు అధ్యక్షుడు చెన్నకృష్ణ, ఎన్ ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు, ఉబేదుల్లా పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్ ,యూత్ మండలాధ్యక్షుడు రఫిక్ ,యూత్ లీడర్ వసీం అత్తార్, చిన్నమండెం మండల అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్, మోదిన భాష తదితరులు పాల్గొన్నారు.

## వైవీయూ వాలంటీర్ల శ్రమదానం

**వైవీయు ఆగస్టు 4, ప్రభాతవార్త**



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా యోగివేమన విశ్వవిద్యాలయం పీజీ కళాశాల విద్యార్థులు సైన్సు బ్లాక్‌లో శ్రమదానం చేశారు. విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్ - 5 ప్రోగ్రాం ఆఫీసర్ ఆచార్య వి.సునీత ఆధ్వర్యంలో సి.వి.రామన్ సైన్స్ ప్రాంగణంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను, పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. ఎన్ఎస్ఎస్ సెల్ సమన్వయకర్త డా. వెంకటరామిరెడ్డి పాల్గొని వలంటీర్లను అభినందించారు. కార్య క్రమంలో ప్రొఫెసర్ చంద్రమతి శంకర్, వలంటీర్లు పాల్గొన్నారు.

## లోక్‌సభలో రాహుల్ గాంధీ పున: ప్రవేశం

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, వాయనాడ్ లోక్‌సభ సభ్యుడు రాహుల్ గాంధీ పరువు నష్టం దావా కేసులో కింది కోర్టు విధించిన శిక్షపై స్టే విధించడతో రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం పునరుద్దరణకు మార్గం సుగమమైందని ఏపీ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షులు పఠాన్ మహ్మద్ అలీఖాన్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. లోక్‌సభలో రాహుల్ తిరిగి హాజరుకానున్న దృష్ట్యా ఇక ప్రదానికి, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో పాటు బీజేపీ ప్రభుత్వా నికి ముచ్చ మటలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సమస్యలు బీజేపీ ఆర్ఎస్ఎస్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మణిపూర్, హర్యానా, ఢిల్లీ, మహారాష్ట్రలోని ముస్లిం మైనార్టీల ఊచకోతలు ఇతర ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి తమ నాయకుడు నిలదీస్తాడని ఆయన పేర్కొన్నారు.

## ఉపముఖ్యమంత్రికి మహిళా పోలీసుల వినతి..

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



ఏపీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖామంత్రి అంజాద్ బాషాను శుక్రవారం కడప జిల్లా మహిళా పోలీసు సంక్షేమ అసోసియేషన్ మహిళా పోలీసులు వినతిపత్రాన్ని సమర్పించి ఆవేదనను వ్యక్తం చేశారు. మహిళా పోలీసు వారికి సరైన జాబ్‌చార్టులేని కారణంగా లైన్ డిపార్ట్‌మెంట్ లేనందున ఎదుర్కొంటున్న సమస్యల గురించి హోంశాఖ మదర్ డిపార్ట్‌మెంట్‌గా కొన సాగిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని పటిష్టమైన మహిళా పోలీసు చట్టం తీసుకు రావాలని సీఎం జగన్ దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో ఉమాదేవి, సౌజన్య, రేవతి, కమాల్‌బీ, సౌజన్య, నిర్మలా పాల్గొన్నారు.

## ఆగస్టు 6న జిల్లాకు పీసీసీ అధ్యక్షుడు రాక

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



ఆగస్టు 6వ తేదీ కడప జిల్లాకు ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విచ్చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై.విష్ణుప్రీతంరెడ్డి తెలిపారు. స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఏపీలో కాంగ్రెస్ బలోపేతం చేయడంలో భాగంగా అన్ని అసెంబ్లీ కన్వీనర్‌లను నియమించడం జరిగిందన్నారు. ఐదు జిల్లాలకు చెందిన కన్వీనర్లు ఈ సమావేశంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ ఆర్టీఐ విభాగం రాష్ట్ర ఛైర్మన్ లక్ష్మయ్య, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెన్నపూస మధురెడ్డి, కార్మిక విభాగం కమలాపురం అధ్యక్షుడు జాదవ అశోక్‌రావు పాల్గొన్నారు.

## వై నాట్ పులివెందుల..

### మొన్న జరిగిన ప్రజా ప్రభంజనమే సాక్ష్యం

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



జగన్‌మోహన్‌రెడ్డి మొన్న ఆయన నియోజకవర్గం పులివెందులలో టీడీపీ జన ప్రభంజనం ఎలా ఉందో చూసి ఉంటారని పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగుతూ నన్నెవరు చూడలేదులే అను కొన్నట్లు ఉంది మీ పాలన అని మీరు మీ పాదయాత్రలో ఎన్నో అమలు కానీ హామీలు ఇచ్చారు. అడిగిన వారికి కాదన కుండా మన ప్రభుత్వం వచ్చిన తరువాత అన్నీ వేస్తానన్నారు. ఉద్యోగులకు సీఆర్‌పీ వారంలో వేస్తాను, పేదలకు ఇల్లు కట్టి తాళం చెవి చేతికిస్తానని ప్రజలను మోసం చేశారని తెదేపా నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సారి కొత్త డ్రామాతో వై నాట్ 175తో వస్తున్నారు. కనీసం నీ పరువు నీ తండ్రికి తల ఒంపులు లేకుండా కనీసం పులివెందులను కాపాడుకునే ప్రయత్నం చేయాలని హితవు పలికారు. అందుకే మా నాయకుడు వైనాట్ పులివెందుల అని మా కార్యకర్తలకు ప్రజలకు దిశా నిర్దేశం చేశారన్నారు. ఆయనకు పులివెందులలో జనప్రభంజనం స్వాగతం పలికారని గుర్తు చేశారు. కార్యక్రమంలో 5వ డివిజన్ ఇన్‌ఛార్జి బండి జయశేఖర్, 39వ డివిజన్ ఉపాధ్యక్షులు గౌస్‌పీర్, జిల్లా బీసీ సెల్ ఉపా ధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి కోయిలకుంట శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

**రామసముద్రం ఆగస్టు 4, ప్రభాతవార్త**



పూజిత (ఫైల్ ఫొటో)

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మ హత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రామ సముద్రం మండలంలో చోటుచేసుకుంది. ప్రాథమిక సమాచారం మేరకు ఆర్.నడింపల్లె పంచాయతీ మిట్టపల్లెకు చెందిన మంజునాథ్ భార్య పూజిత గతకొంత కాలంగా తనకు బంగారు నగలుతీసియ్యాలని భర్తను కోరుతూ ఉండేది. ఈనేపథ్యంలో గత కొన్నిరోజులుగా టమాటా పంటకు చెందిన డబ్బులు వస్తుండగా నగలు కొనియ్యాలని పూజిత తన భర్తను ఒత్తిడి చేసింది.అయినా అతను నగలు తీసియ్యకపోవడంతో మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిందని , చికిత్స కోసం వెంటనే ఆమెను మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పూజిత తుది శ్వాస విడిచిందని వారు తెలిపారు. అయితే కుటుంబ కలహాలతోనే పూజిత ఆత్మహత్య చేసు కుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పూజిత ఆత్మహత్యకు గల కారణాల పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. మృతురాలుకు ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నట్లు సమాచారం.

## ఖరీఫ్ సీజన్‌కు ఎరువులు సిద్ధం

**దువ్వూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్ సీజన్‌కు రసాయనిక ఎరువులు సిద్ధం చేసినట్లు మండల వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం దువ్వూరు సచివాలయం-1, 2లో నిల్వ ఉన్న రసాయనిక ఎరువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ సచివాలయాల్లో ఒక్కో సచివాలయంలో సుమారు 15 టన్నులు ఎరువులు ఉంచామన్నారు. ఇండియా, యూరియా, కాంప్లెక్స్ రసాయనిక ఎరువులున్నాయని అవసరమైన రైతులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలు చెల్లించి రైతు భరోసా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ అధికారి నుంచి తీసుకోవాలన్నారు. అవసరమైతే ఇంకా తెప్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో ఎటువంటి రసాయనిక ఎరువులు కొరత లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయాధికారులు చరణ్ పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు వైద్యపరీక్షలు

**దువ్వూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని గుడిపాడు, పుల్లారెడ్డిపేటలలో ఉన్న ప్రభుత్వ వసతి గృహ విద్యార్థినీ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అలాగే దోమల నివారణకు పిచికారి చేయించామని డా.సమీరా తెలిపారు. గుడిపాడు బీసీ వసతి గృహం, పుల్లారెడ్డిపేటలోని ఎస్సీ వసతి గృహం, కస్తూర్బా పాఠశాలలోని వసతి గృహాలలో దోమల నివారణకు పిచికారి చేయించామన్నారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు కూడా చేశామన్నారు. కస్తూర్బాలో ఇంటర్ చదువుతున్న బాలికలకు రక్తహీనత నిర్ధారణ పరీక్షలు చేశామన్నారు. రక్తం తక్కువ ఉన్న వారికి ఐరన్ మాత్రలు పంపిణీ చేశామన్నారు. ఆయా సచివాలయాల పరిధిలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో మలేరియా యూనిట్ అధికారి శ్రీనివాసులు, మురళీధర్, వెంకటేష్, ప్రిన్సిపల్ మల్లేశ్వరి, మాధవీలతలు పాల్గొన్నారు.

## జనసేన అధినేతను కలిసిన సాయినాథ్‌శర్మ

**కమలాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



విజయవాడలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను శుక్రవారం మధ్యాహ్నం కమలాపురం తెదేపా నేత కాశీభట్ల సాయి నాథ్‌శర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పవన్‌తో ఆయన 45నిమిషాల పాటు పలు రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు.

## ఉర్దూ కంప్యూటర్ కోర్సులో ఉచిత శిక్షణ

### రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

**వాల్మీకిపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



ఉర్దూ అకాడమి రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ల సంయుక్త ఆధ్వ ర్యంలో డీడీఈఓ(డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్) కోర్సులో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ తెలిపారు. శుక్రవారం వాల్మీకిపురంలో ఉర్దూ అకాడమి ఉచిత శిక్షణ కోర్సుల ఉత్తర్వులను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మైనారిటీల సంక్షేమం, ఉర్దూ బాషాభివద్ది కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు ఇందులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ఉర్దూ అకాడమి స్కిల్ డెవలప్‌మెంటు కార్పోరేషన్‌లో సంయుక్త ఆధ్వర్యంలో మైనారిటీ యువతకు కంప్యూటర్ కోర్సులో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 17వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 36 ఉర్దూ అకాడమి కంప్యూటర్ శిక్షణ కేంద్రాల్లో తమ పేర్లను నమోదుచేసుకోవాలని అలాగే ఆన్‌లైన్ లోను దరఖాస్తు చేసుకోవచ్చు నన్నారు. ఈనెల మూడోవారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని వివరించారు. ఈశిక్షణ కోర్సుల్లో ప్రవేశానికి అభ్యర్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై, 40 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండాలని ఉర్దూ బాష చదవడం, రాయడం వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కోర్సు పూర్తైన తరువాత ఇచ్చే సర్టిఫికేట్ ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఎంతోఉపయోగపడుతుందన్నారు. మూడు నెలల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రతి బ్యాచ్‌లో 30 మందికి ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఫిరోజ్ సుల్తానా, ఉపాధ్యాయులు జమీల్‌అహ్మద్, అల్లాబక్షు,నాజ్ అక్తర్, హసీనాతాజ్, ఫిరోజ్‌ఖాన్, జావిద్‌హుస్సేన్ పాల్గొన్నారు.

## గిరిజన ఓట్లు అవసరం లేదా

### గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాధనాయక్

**కేవి.పల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



మండలం మఠంపల్లె గ్రామ పంచాయతీలోని కలికిరి వాండ్లపల్లె రోడ్డు పక్కన గిరిజనులు ఉంటున్న పూరి గుడిసెలు వద్దకు శుక్రవారం గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాధనాయక్ సీపీఐ నియోజకవర్గ కార్య దర్శి టీఎల్ వెంకటేష్‌తో కలిసి వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈసందర్భంగా గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విశ్వనాధ నాయక్ మాట్లాడుతూ 75 సంవత్సరాల సుదీర్ఘ భారతదేశ స్వాతంత్ర్య చరిత్రలో నేటికీ కూడీ గిరిజనులు సెంటు భూమి కూడా నోచుకోలేని దయనీయ పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరమన్నారు. ఓట్ల కోసం రాజకీయ నాయకులు వారిని వాడుకుంటున్నారే తప్ప వారి అభివద్ధికి ఏమాత్రం తోడ్పాటు అందించలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి నేనున్నానంటూ కులం మతం చూడనని చెప్పి గిరిజన ఆదివాసి బిడ్డల ఓట్లతో అధికారంలోకి వచ్చి నేడు వారిని విస్మ రించడం శోచనీయమన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న గహాలు ఇస్తున్నామని చెప్పుకుంటున్న వైసీపీ నాయకులు కళ్లకి ఈగిరిజన బిడ్డలు కనబడ లేదా ని ప్రశ్నించారు. మన ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గడిచిన ఎలక్షన్‌లో వీరి ఓట్లు దండుకుని నేడు అగ్ర వర్ణ బడాబాబుల మెప్పు కోసం వారికి ఇవ్వ వలసిన పట్టాలు ఆపడం ఏంటన్నారు. ఎమ్మెల్యే అండతో స్థానిక బడా నాయ కులు పోలీసులు, రెవెన్యూ సిబ్బందిని అడ్డుపెట్టుకుని గిరిజన బిడ్డలు వేసుకున్న గుడిసెలను పీకించడం చూస్తుంటే ఈనాయకులు ఎవరికోసం పనిచేస్తున్నారో అర్థమవుతుందన్నారు. వెంటనే ఇక్కడ ఉంటున్న గిరిజనులకు పట్టాలిచ్చి పక్క గహా లు నిర్మించాలన్నారు. లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో పుల్లయ్య, స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

## మంచి అలవాట్లతో - ఆరోగ్యం మన సొంతం

**పీలేరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



ప్రజల మంచి అలవాట్లతోనే ఆరోగ్యం మన సొంతం అని హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు. మేలైన అలవాట్లు కుటుంబానికి సమాజానికి ఎంతో మేలని అవగాహనతోనే అవి సాధ్యమని వైద్యాధికారి రమేష్‌రెడ్డి ఆదేశాలతో నిర్వహించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అంటువ్యాధుల సంక్రమణ వ్యాప్తిని ఆపడంలో అందరి సహకారం అవసరమని లేనిచో అంటువ్యాధులతో పెద్దలకు పనిచేసే సామర్థ్యం పిల్లల్లో విద్యాభివద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. మంచి ప్రవర్తన గూర్చి అందరు అలవర్చుకున్న రోజే ఆరోగ్య సమస్యలకు అడ్డుకట్ట వేయచ్చునని కొండయ్య పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక ఏయన్ఎం లక్ష్మీ , ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ గ్రేటర్, కపుల్స్ ఆధ్వర్యంలో డెంటల్ క్యాంపు



**పీలేరు, ఆగస్టు 4 ప్రభాతవార్త:**

పట్టణంలోని చిత్తూరు మార్గంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నందు మాడెంటల్ వైద్యు లు భాను ప్రకాష్‌రెడ్డి, మౌనికా ఆద్వర్య్యం లో 450 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ చేసి అందులో 73 మందికి పంటి సమస్యలు గుర్తించి వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. పామిడి నాగరాజు 50 పేస్టులు, బ్రెష్‌లు పిల్లలకు విరాళంగా అందించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వైస్‌గవర్నర్ సోమిశెట్టి సురేష్‌బాబు, పామిడి నాగరాజ, జయచంద్ర, అరవింద్‌బాబు, శివఫణేష్, మహీ ధర్, శంకర్నాథ్, నరసింహులు, సుబ్బరాజుశెట్టి స్కూల్ ఉపాధ్యాయ బందం పాల్గొన్నారు.

## మానసిక రోగులకు వైద్య పరీక్షలు

**కేవిపల్లె ఆగస్టు 4, ప్రభాతవార్త:**



మండలంలోని జిల్లేళ్లమంద పీహెచ్‌సీలో మెంటల్ హెల్త కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా సుమారు 10మంది మానసిక రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. నరాలబలహీనత, నిద్రలేకపోవడం, మతిమరుపు, మైగ్రేన్, వంటి సమస్యలకు సంబంధించి కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లేళ్లమంద పీహెచ్‌సీ వైద్యాధికారి వేణుగోపాల్‌రెడ్డి వైద్య సిబ్బంది శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

### ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాష

**కడప ఆగస్టు 4,ప్రభాతవార్త**



సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని,పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా అన్నారు. శుక్రవారం స్థానిక ఉపముఖ్య మంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష నివాస కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద మంజూరైన రూ 9.16 లక్షల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష మాట్లాడుతూ.... పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్రం ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేద వాడిని ఆదుకోవడానికి ఆరోగ్యశ్రీ పథకం వర్తించని జబ్బులకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద పేదప్రజలకు ఆర్థిక సహాయం అందించినం దుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. కడప నగరంలో ఈ నాలుగేళ్ల లో రూ 8 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయం కింద ఇంత పెద్ద మొత్తంలో పేద ప్రజలకు సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఐదు మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద లివర్ ట్రాన్స్ ప్లాంట్ చికిత్సకు దాదాపు ఒక్కరికి 30 లక్షలు సాయం అందించడం జరిగిందన్నారు. తొలుత కడప నగరానికి చెందిన 6 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.9.16 లక్షల చెక్కులను ఆర్థిక సహాయం క్రింద ఎల్ ఓ సి లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ భాష చేతుల మీదుగా పంపిణీ చేశారు. 10 ఏళ్ల బాలుడి కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సకు డిప్యూటీ సీఎం ఆర్థిక భరోసా స్థానిక నాగరాజ్ పేట మున్సిపల్ స్కూల్లో ఏడో తరగతి చదువుతున్న మహమ్మద్ హాకీబ్ కాలేయం దెబ్బతినిందని తల్లిదం డ్రులు బాబా పక్రుద్దీన్, హసీనా తెలిపారు. చెన్నైలోని బేబీ చిల్డ్రన్ కేర్ లో చూపిస్తున్నా మని లివర్ ట్రాన్స్ ప్లాంటుకు దాదాపు గా 30 లక్షల వరకు ఖర్చు అవుతుందని అంజాద్ బాషాకు వారు విన్నవించుకోవడంతో ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ కింద బాలుడికి కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స చేయించడానికి శాయశక్తు ల కృషి చేస్తా నని వారికి ఆర్థిక భరోసా కల్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, వైఎస్సార్సీపి నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పుంగనూరు ఏమైనా పాకిస్తానా?

### చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం దుర్మార్గం

### టిడిపి నేత జగన్‌రాజు



పుంగనూరులో చంద్రబాబు పర్యటనలో జగన్‌రాజు

**రాజంపేట అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త**

పుంగనూరు నియోజకవర్గం పాకిస్తాన్‌లో ఏమైనా ఉందా? అని తెలుగు దేశంపార్టీ రాజంపేట నియోజవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు ప్రశ్నించారు. ప్రాజెక్టుల పరిశీలన కోసం పుంగనూరు, మదనపల్లె నియోజకవర్గాల పర్యటనకు వెళ్లిన తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును అడ్డుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. ప్రతిపక్ష నేత ప్రాజెక్టులను సందర్శిస్తే వైకాపాకు ఉలికిపాటు ఎందుకు అని ప్రశ్నించారు. పుంగనూరు నియోజకవర్గం పాకిస్తాన్‌లో ఉంటే పర్యటించడం నేరమవుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలకు మేలు చేసే పనులు చేసి ఉంటే చంద్రబాబు పర్యటనను అడ్డుకునేవారు కాదని పేర్కొన్నారు. పార్టీ నాయకులతో కలిసి రోడ్డుమార్గాన వెళుతుంటే బారికేడ్‌లు అడ్డుపెట్టి పర్యటనను అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. పులివెందులలో చంద్రబాబు పర్యటనకు వచ్చిన ప్రజాధరణ చూసి ఓర్వలేక పుంగనూరు నియోజకవర్గంలో చేపట్టిన ప్రాజెక్టుల అవినీతి ఎక్కడ బయట పడుతుందోనన్న భయంతోనే బాబు పర్యటనకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. గతంలో లోకేష్ యువగళం యాత్రకు కూడా ఇదేవిధంగా అడ్డు తగిలి అబాసుపాలయ్యారని గుర్తు చేశారు. ఇకనైనా వైకాపా నేతలు తమ వైఖరిని మార్చుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో నిరంకుశ పాలనతో ప్రతిపక్ష నేతల పర్యటనను కూడా అడ్డు తగిలే పాలకులకు ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

**చంద్రబాబు పర్యటనకు పెద్దఎత్తున తరలివెళ్లిన జగన్**

మదనపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో పర్యటిస్తున్న చంద్రబాబు సభల్లో పాల్గొనేందుకు రాజంపేట సీనియర్ నేత జగన్‌రాజు పెద్దఎత్తున వాహనాల్లో అనుచరులతో కలిసి తరలివెళ్లారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి 130 వాహనాల్లో కాన్వాయ్‌గా చంద్రబాబు పర్యటనకు వెళ్లారు.

## 9వ తేదీన మైదుకూరు మండల సమావేశం

**మైదుకూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

మైదుకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు 9వ తేదీ ఉదయం 11 గంటలకు మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె. రమణారెడ్డి తెలిపారు. కావున మండల ప్రజా పరిషత్ కార్యవర్గ సభ్యులు, సంబంధికులు అందరూ మండల ప్రజా పరిషత్ సమావేశం మందిరంలో జరుగు సమావేశమునకు తప్పక హాజరు కావాలని కోరారు.

**NAME CHANGE**

Laxmi Devi (Old Name) W/o. N. Venkata Subba Raju Racha palli (V&P), Ontimitta (M), Y.S.R. Kadapa, A.P., Now I am change my name Nandiman dalam Laxmi Devi (New Name)

## మదనపల్లె బైపాస్‌లో చంద్రబాబుకు ఘన స్వాగతం

### గజమాలతో స్వాగతించిన టిడిపి నాయకులు

**మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**

ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా శుక్రవారం సాయంత్రం మదనపల్లె సరిహద్దులోని బైపాస్ రోడ్డు మార్గాన వెలుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును గజమాలతో ఘనంగా స్వాగతించారు. తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్‌బాషా అన్నమయ్య సర్కిల్ లోని బైపాస్‌రోడ్డులో ఘనంగా గజమాలతో స్వాగతించారు. పెద్దఎత్తున బాణ సంచా పేల్చి చంద్రబాబుకు స్వాగతం పలికారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని కురబల కోట మండలం అంగళ్ళు నుంచి పుంగనూరు నియోజకవర్గానికి వెలుతుం డగా మార్గమధ్యంలోని అన్నమయ్య సర్కిల్‌లో చంద్రబాబు నాయుడును స్వాగత ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శ్రామిక జనగర్జనను విజయవంతం చేయండి

### మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు

**మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**



విజయవాడలో ఈనెల 9న జరిగే శ్రామిక జనగర్జనను విజయవంతం చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్య దర్శి సురేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఏఐటియుసి కార్యాలయంలో మున్సి పల్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ విజయవాడలో జనగర్జన సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నమయ్య జిల్లాలోని మున్సిపల్ కార్మికులు అందరూ తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 6, 7వ తేదీల్లో అన్ని మున్సిపాలిటి పరిధిల్లో సైకిల్, మోటార్ ర్యాలీల ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందన్నారు. 8న మానవహారాలు జరుగుతుందన్నారు. కార్మికుల పరిష్కారం కోసం ప్రభుత్వం స్పందించకపోతే ఆందళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి దేవా, ఉపాధ్యక్షులు తిరుమల, నాయకులు వాసు, నాగరాజు, వరప్రసాద్, గోపాల్, ఇంద్రాణి పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**రామసముద్రం, ఆగస్టు 4 ప్రభాతవార్త:**



రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని టిడిపి మండల యువనాయకులు విజయగౌడు తెలిపారు. శుక్రవారం ఉమ్మడి చిత్తూరుజిల్లాలో ప్రాజెక్టుల పరిశీలకు విచ్చేస్తున్న చంద్రబాబు పర్యటనకు రామసముద్రం మండలం నుంచి అనుచరులతో కలసి పర్యటించారు. మదనపల్లెలో చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికారు. చంద్రబాబునాయుడుకు అపార అనుభవం, అయనకు ఉన్న దీర్ఘదృష్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు శ్రీనివాసగౌడు, రెడ్డివారి ప్రదీప్‌గౌడు, అల్తాఫ్‌బాష, శివశంకర్, రఘునాథ్‌రెడ్డి, రాజేష్ శీతయ్య, కిట్ట, సలీం, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీకళాశాలను సందర్శించిన న్యాక్ టీమ్

**మదనపల్లెక్రైం, ఆగస్టు 4 ప్రభాతవార్త :**



పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో న్యాక్‌బృందం రెండు రోజులుగా పరిశీలించింది. కళాశాలలోని అన్ని విభాగాలను సందర్శించి ఈ బృందం తనిఖీ లను నిర్వహించారు. మౌళిక సదుపాయాలను పరిశీలించి హాస్టల్‌ను సంద ర్శించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో వేర్వేరుగా సమావేశమై స్థితిగతులపై చర్చించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి, కోఆర్డినేటర్ విష్ణుప్రియ, మోహన్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

**మదనపల్లెక్రైం, ఆగస్టు 4 ప్రభాతవార్త :**



ఈశ్వర్‌రెడ్డి (ఫైల్ ఫోటో)

రైలుకిందపడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం మదన పల్లె రూరల్ మండలం సిటిఎం రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకొంది. సత్యసాయి జిల్లా బత్తలపల్లె సమీపంలోని రాఘవపల్లెకు చెందిన ఈశ్వర్‌రెడ్డి(55) రైలుకిందపడి మృతి చెందినట్లు కదిరిరైల్వే పోలీసులు నిర్ధారణ చేశారు. ధర్మవరం–పాకాల రైలు టికెట్ మృతుడి జేబులోఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గుంతకల్లు నుంచి తిరుపతివైపు వెలుతున్న రైలు కిందపడి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం ఘటనపై బాధిథ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు రైల్వే పోలీసులు చెప్పారు.

## నిందితులను కఠినంగా శిక్షించాలి

### ఎమ్మెల్యే నవాజ్‌బాషా

**మదనపల్లెక్రైం, ఆగస్టు 4 ప్రభాతవార్త**



మదనపల్లెలో గురువారం మహిళా లెక్చరర్ రుక్సానా దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా గురువారం జిల్లా ప్రభుత్వాసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుక్సానా హత్యకేసు నిందితులను కఠినంగా శిక్ష పడేలా పోలీసులు చర్యలు చేపట్టాలన్నారు. ఘటనపై ఆయన ఆరాతీశారు. మదనపల్లెలో ఇలాంటి ఘటనలు మరోమారు పునరావృతం కాకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## రౌడీ, గుండాయిజీన్ని ప్రోత్సహిస్తున్న జగన్‌రెడ్డి

### చంద్రబాబుపై దాడికి ఖండించిన సిపిఐ నాయకులు

**మదనపల్లె, ఆగస్టు 4 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో రౌడీ, గుండాయిజాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పెంచి పోషిస్తు న్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి నరసిం హులు ఆరోపించారు. మాజీ ముఖ్య మంత్రి ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు తంబళ్లపల్లె నియోజకవర్గం అంగళ్ళు గుండా విచ్చేస్తుండగా వైసిపి కార్యకర్తలు దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ దాడిని ఆయన ఖండించారు. రాష్ట్రంలో ఎవరైనా సభలు, సమావేశాలు నిర్వహించి పాలక ప్రభుత్వాల పరిపాలన తీరుపై మాట్లాడే హక్కు ఉంటుందని ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా వైసిపి ప్రభుత్వం పరిపాలిస్తుందని ఆయన దుయ్యబట్టారు.

## దివ్యాంగులకు రైల్వే పాసులు పంపిణీ

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



అనిబిసెంట్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఆల్ ఆఫ్‌యు దివ్యాంగుల వయోవృద్ధుల సేవా సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు అఫ్జల్, గౌరవా ధ్యక్షులు చలపతిరావు ఆధ్వర్యంలో దివ్యాంగులకు రైల్వే పాసులు పంపిణీ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు అఫ్జల్ మాట్లాడుతూ రైల్వే పాస్ లేని దివ్యాంగులు సదరం మెడికల్ సర్టిఫికెట్, 3 ఫొటోలు, ఆదార్ కార్డు జిరాక్స్ తీసుకొని సమీప రైల్వే స్టేషన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని గౌరవాధ్యక్షులు చలపతిరావు తెలిపారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

### – న్యూరోకేర్ వైద్యశాల వైద్యులు క్రాంతిరెడ్డి, మోహన్ మురళీకృష్ణ

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



కడప సీఎస్ఐ హైస్కూలు ఎదురుగా ఉన్న జగదీష్ న్యూరో కేర్ వైద్యశాల ఆధ్వర్యంలో కడప నగరంలోని రామకృష్ణ నగర్ వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆ ప్రాంత ప్రజలు విరివిగా హాజరు కావడంతో వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో జగదీష్ న్యూరో కేర్ వైద్యశాల వైద్య నిపుణులు జనరల్ ఫిజీషియన్ డయాబెటిలిస్ట్ ఎక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.క్రాంతిరెడ్డి, న్యూరో సర్జన్ డా.ఎన్.మోహన్ మురళీ కృష్ణ హాజరై వ్యాధిగ్రస్థులను పరీక్షించి వారికి సూచనలు, సలహాలతో పాటు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ వైద్య శిబిరంలో షుగర్, బీసీ పరీక్షలు, వెన్నుపూస సమస్యలు, తలలో గడ్డలు, నీరు చేరడం, మూర్చ, పక్షవాతం, తిమ్మిర్లు, నరాల బలహీనత, నిద్ర సమస్యలు, గుండె, ఊపరితిత్తుల వ్యాధులు కిడ్నీ, మూత్ర తదితర వ్యాదులకు పరీక్షలు చేసినట్లు తెలిపారు. వైద్యశాలలో పేదలకు వైద్యం అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్నామన్నారు. జగదీష్ నగర వైద్యశాలలో వైద్య ఖర్చులలో 25 శాతం తగ్గిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. జగదీష్ న్యూరో కేర్ వైద్యశాల 11 సంవత్సరాల నుంచి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యమాత గోడపత్రాలు ఆవిష్కరణ

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



అద్భుతాలను చేసే మరియతల్లి చెంతకు వచ్చి పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందుకొని సుఖ సంతోషాలతో జీవించాలని ఆరోగ్యమాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ ఫాదర్ ఎండీ ప్రసాదరావు అన్నారు. శుక్రవారం పుణ్యక్షేత్రంలో ఆరోగ్యమాత మహోత్సవం 2023 సంవత్సరం గోడ పత్రాలను సహాయ గురువు, అమ్మ గార్లు, కమిటీ పెద్దలు, వివిధ సొసైటీ ప్రతినిధులు, యువతతో కలిసి ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప జిల్లాకు మరియ తల్లి ఆరోగ్య ప్రదాయిని అని, వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారిని తన అక్కున చేర్చుకొని పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని మరియ తల్లి అందిస్తున్నదని అందుకే ఆమె ఆరోగ్య మాతగా పిలవబడుతుందని తెలిపారు. 7, 8 తేదీల్లో కడప నగరంలోని ప్రధాన రహదారుల గుండా మరియ తల్లి ప్రత్యేకంగా అలంకరించబడి తేరు ప్రదర్శన, సాంస్కృతిక కార్య క్రమాలు, ప్రత్యేక దివ్యబలిపూజ సమర్పించడం జరుగుతుందన్నారు. విశ్వాసులు పాల్గొని మరియ తల్లి దైవ అనుగ్రహాలను పొందాలని ఆయన కోరారు. అపోస్తులికా పాలనాధికారి బిషప్ డా.గాలిబాలి తండ్రి ఆదేశాల మేరకు ఆరోగ్యమాత తిరునాళ్ల మహోత్సవాలు, పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఆధ్వర్యంలో వైభవంగా ఆవిష్కరణ వేడుకలు చర్చి నందు జరిగాయి. ఈ కార్య క్రమంలో సహాయ డైరెక్టర్ డా.రెవ ఫాదర్ విల్సన్, ఆరోగ్యమాత అమ్మగార్లు, చర్చి తిరు నాళ్ల కమిటీ సభ్యులు, విన్సెంట్ ది పాల్, మౌలిక సంఘం, శాంతి సేవా సొసైటీ సభ్యులు, కమిటీ పెద్దలు ఆంథోని, డేవిడ్, సబస్టియన్, మోహన్, రాజేష్, కల్యాణ్, వినిత్, సిస్టర్ స్వప్న, లూర్దు, యువత పాల్గొన్నారు.

## జగనన్న ఇల్లు ఆక్రమణకు యత్నం

### – ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, కమిషనర్ ఆదేశాలు

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

కడప నగర పరిధిలోని సి.కె.దిన్నె మండలం చెర్లోపల్లి జగనన్న కాలనీ సర్వే నెంబరు 149, 150 ప్లాట్ నంబరు 3006లో నిర్మించిన ఇళ్ల ఆక్రమిం చారు. జగనన్న లబ్ధిదారులకు ఇచ్చిన ఇంటిని ఇంటి నిర్మాణానికి 2 బిల్లులు వచ్చినప్పటికీ కడ్డీలు, సిమెంటు ప్రభుత్వం మంజూరు చేసి స్లాబ్ లెవల్ గోడలు పూర్తయిన ఇంటినే ఒక ప్రభుత్వ ఉద్యోగి, ఆయన భార్య ఆక్రమించారని బాధితులు పద్మశ్రీ, నల్లా కిశోర్‌కుమార్ అనే భార్యభర్తలు ఆవేదన వ్యక్తం చేశా రు. జగనన్న కాలనీలో తమకు 2021 జనవరిలో 1.75 సెంట్లు స్థలం ప్రభుత్వం కేటాయించిందని ప్రభుత్వం ఇచ్చిన బిల్లులు అన్ని అంది స్లాబు వరకు గోడలు పూర్తయినట్లు తెలిపారు. ఇప్పటికే రూ.13లక్షలు ఖర్చు చేశామని వాపోయారు. ఈ మేరకు మండల తహసీల్దారుకు ఫిర్యాదు చేయగా దొంగ పట్టా కలిగిన కృష్ణమూర్తి వారి కుటుంబంపై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌కు, డీఈవో, సీకె దిన్నె పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు లెటరు పెట్టడం జరిగిందని బాదితులు తెలిపారు. ఆక్రమణదారులపై కేసు కూడా నమోదైందని తెలిపారు. ఈ విషయంపై కడప కార్పొరేషన్ కమిషనర్‌ను కలిసి తెలపగా బాధితులకు వారి లంటిని అప్పగించాలని హౌసింగ్ డీఈకి ఆదేశాలు చేశారని అయినా తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. డీఈకి మాకు ఆక్రమణ దారులకు మధ్యస్త పంచాయతీ చేయాలని చూస్తున్నారని బాధను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు కోరారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే

**కమలాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన జాబ్ మేళాకు వివిధ కంపెనీలు హాజరయ్యాయి. ఈ కార్యక్రమానికి స్థానిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సీపీ రాజగోపాల్‌రెడ్డి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణ పొందిన నిరుద్యోగులకు ఇలాంటి అవకాశం రావడం చాలా అదృష్టమన్నారు. కొప్పర్తిలో డిక్సన్ కంపెనీ ద్వారా అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, వివిధ కంపెనీల హెచ్ఆర్ అధికారులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## ఏపీఎన్ఆర్టీఎస్ సేవలు ప్రశంసనీయం..

**కడప కార్పొరేషన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

బతుకుదెరువు కోసం డ్రైవర్ ఉద్యో గం కొరకు అనిపి రాజేష్ నాలుగేళ్ల క్రితం కువైట్‌కు వెళ్తే అక్కడ డ్రైవర్ బదులుగా ఎడారి ప్రాంతంలో వ్యవసాయ క్షేత్రంలో కూలి పనిగా స్పాన్సర్ నియమించారని ఏపీ ఎన్ఆర్టీఈఎస్ డైరెక్టర్ ఇలియాస్ సీహెచ్, కువైట్ వైకాపా కన్వీనర్ ముమ్మిడి బాలిరెడ్డిలు పేర్కొన్నారు. కష్టమైనప్పటికీ ఓర్చుకుంటూ అలాగే పని చేస్తూ ఉండేవాడని చెప్పారు. 2 సంవత్సరాల క్రితం రాజేష్ కారు ప్రమాదం జరిగి రెండు నెలల పాటు ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నాడన్నారు. ఆసుపత్రి నుంచి డిశ్చార్చి అయిన రాజేష్‌ను కువైటీ ఇంట్లో హౌస్ బాయ్‌గా నియమించారు. పనులు ఎక్కువ ఉన్నప్పటికీ కుటుంబం కోసం చేశారు. కువైటి ఇంటిలో రాజేష్‌ను భౌతికంగానూ హింసించారు. బాధలు భరించలేక కువైటీ ఇంటి నుంచి పారిపోయి అక్కడక్కడ చిన్నా, చితక పనులు చేసుకుంటూ ఉండేవాడు. అకామా, పాస్‌పోర్టు లేక రాజేష్ ఇబ్బందులు పడ్డాడు. కువైట్‌లో పోలీసులు చెకింగ్ ఉంటుందని భావించి ఏపీ ఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ ఎం.వి.నరసారెడ్డి రాజేష్ ఆశ్రయించాడు. ఇండియాకు తిరిగి వెళ్లడానికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. స్పందించిన నరసారెడ్డి సామాజిక కార్యకర్త సి.రెడ్డయ్యరెడ్డితో కలిసి ఎంబసీ అధికారులతో మాట్లాడి అవుట్ పాస్‌పోర్టు తయారు చేయించి రాజేష్‌ను సురక్షితంగా ఇండియాకు చేర్చారు. సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, భారత రాయబార కార్యాలయ అధికారులకు, ఏపీఎన్ఆర్టీఎస్ ఛైర్మన్ మేడపాటి వెంకట్, సీఈవో హేమలత, డైరెక్టర్ బి.హెచ్.ఇలియాస్, కువైట్ వైకాపా కన్వీనర్ బాలిరెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ నరసారెడ్డి, రెడ్డయ్యరెడ్డిలకు రాజేష్ ధన్యవాదాలు తెలిపారు. ఏపీ ఎన్ఆర్టీఎస్ సేవలను ప్రశంసించారు.

## నర్సరీ మొక్కలపై విష ప్రయోగం - పోలీసులకు పిర్యాదు

**కలికిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని నగిరిపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న రమణకు చెందిన నర్సరీలోని మొక్కలపై కొందరు దుండగులు విష ప్రయోగం చేశారు. మొక్కలకు నీరందించే మంచినీటి ట్యాంకుల్లో విషం కలపడంతో ఆ నీటిని నర్సరీలోని మొక్కలకు కొట్టడంతో సుమారు రూ.1.50లక్షలు విలువ చేసే మొక్కలు చనిపోయాయి. దీంతో బాధితుడు రమణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## చలో తిరుపతి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### – గోడ పత్రాలు విడుదల చేసిన స్ట్రగుల్ కమిటీ

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



మండలంలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు (ఆర్టీపీపీ)లో స్ట్రగుల్ కమిటీ నాయకులు విద్యుత్తు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని దశల వారీ ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఈనెల 7వ తేదీన ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయం ముందు మహా ధర్నా నిర్వహిస్తు న్నా మని అందుకు సంబంధించిన గోడ పత్రాలను స్ట్రగుల్ కమిటీ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు కన్వీనర్ పొన్నా శివయ్య, సుబ్బిరెడ్డి మాట్లాడుతూ ఈ ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులకు, ఉద్యోగులకు పిలుపునిచ్చారు. విద్యుత్తు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యాలు మొండి వైఖరితో అవలంభిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎం.గంగాధర్, కొండారెడ్డి, వెంకట్, వెంకట స్వామి, చంద్రశేఖర్, సి.చంద్రశేఖర్, నారుబోయిన రాము, ప్రకాష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి

**కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

అక్రమ మార్గంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగం పొందిన ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డిని తొలగించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని విద్యార్థి యువజన సంఘం నాయకులు, విద్యార్థి యువజన సంఘం నాయకులు మాటాడుతూ ఉన్నత విద్యా మండలి, వైవీయూ వీసీ చింతా సుధాకర్, పాలక మండలి సభ్యులందరూ కుమ్మక్కై నిబంధనలను తుంగలో తొక్కి ఈసీ సురేంద్రనాత్‌రెడ్డికి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇచ్చారని, రాష్ట్రంలో ఈసీ సురేంద్రనాథ్‌రెడ్డితో పాటు 22 మందిని హైకోర్టు ఉత్తర్వులతో తొలగిస్తే ఆయన్ను మాత్రమే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా తీసుకోవడం సీఎం జగన్ బావమరిది కాబట్టి అని ఇది ముమ్మాటికి అధికార దుర్వినియోగమని దీనిపై గవర్నకు ఫిర్యాదు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయక కార్యదర్శి ఎం.అంకన్న, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జియావుద్దీన్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్ల బాబు, టీఎన్ఎస్ఎఫ్ కడప పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షుడు భరత్‌కుమార్, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు బి.సురేష్‌నాయక్, ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు టి.ప్రశాంత్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు డేవిడ్, నిరుద్యోగ సంఘం నాయకులు శ్రీనాథ్, శ్రీనివాసులరెడ్డి, గౌస్ పాల్గొన్నారు.

## ప్రజా స్వామ్యాన్ని ఖూని చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 4, ప్రభాతవార్త:**



కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వాలు నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశం కల్పించకుండా నిరుద్యోగులను మోసం చేశాయని ఆర్‌వైఎఫ్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు కొరని షిబు, రాజీవ్ బెనర్జీ తెలిపారు. కడప నగరంలోని లక్ష్యా డిఫెన్స్ అకాడమీలో ఆర్‌వైఎఫ్ రాష్ట్ర కన్వీన్షన్ సందర్భంగా ప్రజాతంత్ర భారతదేశంలో యువత పరిస్థితి అంశంపై సెమినార్‌ను ఆర్‌వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కల్యాణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సెమినార్‌కు ఆర్‌వైఎఫ్ జాతీయ నాయకులతో పాటు రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఏపీ ఇన్‌ఛార్జి జానకీ రాంలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం సెమినార్‌ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం మేక్ ఇన్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా అని చెప్పి అధికారంలోకి వచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆదానీలకు కట్టబెట్టి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా చేస్తోందని మండి పడ్డారు. అలాగే దేశంలో మహిళలపై, దళితులపై దాడులు జరుగుతున్నా మోదీ సర్కార్ స్పందించకుండా మాటల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. దీనికోసం నిరుద్యోగ యువత పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌వైఎఫ్ నాయకులు నరసింహ, ప్రసాద్, రమేష్, నాగేంద్ర, సురేష్, గోపి, సుబ్బరాయుడు, నరసింహారావు, కేశవ పాల్గొన్నారు.

## నియంత పాలన కొనసాగిస్తున్న జగన్ ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు ఆగస్టు 4,ప్రభాతవార్త**



రాష్ట్ర రాజధాని కోసం 33 వేల ఎకరాలు త్యాగం చేసిన రైతుల భూములలో కోర్టు తీర్పులు వ్యతిరేకంగా వచ్చిన 50 వేల మందికి ఇంటి పట్టాలు మంజూరు చేస్తూ జగన్ ప్రభుత్వం నియంత పాలన చేస్తోందని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి విమర్శించారు శుక్రవారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజధాని నిర్మాణం కోసం గత చంద్రబాబు ప్రభుత్వం రైతులకు ప్లాట్లు క్రెటా ఇస్తామని వారి నుండి భూములు ప్రభుత్వం సేకరించిన సంగతి తెలిసిందేనన్నారు. గత ప్రభుత్వం చేసిన భూసేకరణను రాజధాని అభివృద్ధి కోసం ఉపయోగించకపోగా 50 వేల మందికి పట్టాలు పంపిణీ చేయడం జగన్ నియంత పాలనకు నిదర్శనం అన్నారు. అందులో స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల వారు మరియు రాజకీయ నాయకులకు కూడా ఇంటి పట్టాలు పంపిణీ చేయడం శోచనీయమన్నారు. కోర్టులు వ్యతిరేక తీర్పులు ఇచ్చిన ఎవరి సలహాలు సంప్రదింపులు చేయకుండా తాను చేసిందే మంచిదని భావించడం సమంజసం కాదన్నారు. జగన్ కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని ఒక ఫ్యాక్షన్ మనస్తత్వం జగన్ దని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండగా రాజధానిని కొనసాగిస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన అనంతరం రాజధాని రైతులను నట్టేట ముంచారని విమర్శించారు. ఇప్పటికి రైతులు న్యాయం చేయాలని కోర్టుల చుట్టూ తిరగ డం బాధాకరమన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు పనులు ఎక్కడికక్కడ నిలిచి పోయాయని విమర్శించారు. జగన్ ప్రభుత్వం చేసిన ప్రతి పనిని కోర్టులు తప్పు పట్టిన జగన్ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఇతర ప్రాంతాలలో భూములు కొనుగోలు చేసి ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయాల్సింది పోయి రాజధాని కోసం రైతులు ఇచ్చిన భూమిలోనే పట్టాలు పంపిణీ చేయడానికి ఆయన తప్పు పట్టారు. ఇలాంటి దుర్మార్గపు పాలనకు నియంత పాలనకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని పేర్కొన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు ఘంటసాల వెంకటేశ్వర్లు వద్దిబాలుడు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఆయా నిర్వాకం..

### నాలుగేళ్ల బాబుకు గాయాలు

**కమలాపురం, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

అంగన్‌వాడీ ఆయా నిర్వాకం వల్ల నాలుగేళ్ల బాలుడికి తీవ్ర గాయాల య్యాయి. వివరాల్లోకి వెళ్తే కమలాపురం పట్ట ణంలోని బీడీ కాలనీలో ఉన్న అంగన్ వాడీ సెంటర్‌లో ఘటన ఆలస్యంగా వెలు గు లోకి వచ్చింది. గురువారం రోజులాగే చిన్నారులు భోజనం సమయానికి వెళ్లారు. ఆయా భోజనం ఏర్పాట్లు చేస్తు పక్కనే వేడి వేడి సాంబారు ఉంచింది. నిహంత అనే నాలుగేళ్ల బాలుడి మీద సాంబారు పడడంతో బాలుడికి గాయాలయ్యాయి. అంగన్‌వాడీ ఆయా నిర్లక్ష్యం వల్లే జరిగినట్లు సమాచారం. ఈ విషయంపై సీడీపీవోను వివరణ కోరడానికి ప్రభాతవార్త ప్రయత్నించగా ఆమె రిలీవ్ అయినట్లు సమాచారం.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన రచయిత మృతి

**కలికిరి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో జులై 6న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రముఖ రచయిత జరుగుమల్లి వీరయ్య (35) శుక్రవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. జులై 6న వీరయ్య మండలంలోని తిమ్మారెడ్డి కాంప్లెక్స్ ముందు నడిచి వెళ్తుండగా పల్లఓలు పంచాయతీ పడమటపల్లి హరిజనవాడకు చెందిన వినయ్‌కుమార్ తన ద్విచక్ర వాహనంలో అతి వేగంగా వచ్చి ఢీ కొన్నాడు. ఆ సమయంలో యువకుడు వినయ్‌కుమార్ మృతి చెందగా వీరయ్యకు బలమైన రక్తగాయాలు కావడంతో 40 రోజులుగా తిరుపతి స్విమ్స్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. వీరయ్య మృత దేహాన్ని శుక్రవారం పరమేశ్వర సంఘం అధ్యక్షులు చాముండేశ్వరయ్య సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## బిజెపిపై మతం ముద్ర వేసేందుకు ప్రతిపక్షాల ప్రయత్నం

### మైనార్టీల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి

### బిజెపి రాష్ట్ర మైనార్టీమోర్చ అధ్యక్షులు షేక్ బాబి

**రాజంపేట అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త**



స్వార్థంతో భారతీయ జనతా పార్టీపై మతం ముద్రవేసి రాజకీయ లబ్ధి పొందేందుకు కాంగ్రెస్‌తో సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు కుట్రపన్ని ఓటుబ్యాంకు కోసం సిగ్గులేకుండా ప్రయత్నాలు చేస్తున్నాయని బిజెపి రాష్ట్ర మైనార్టీ మోర్చ అధ్యక్షుడు షేక్ బాబి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సాయిలోకేష్ కార్యాలయంలో మైనార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. మైనార్టీల కోసం మోడి ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా తలాక్‌తో ముస్లిం మహిళల వైవాహిక జీవితం దుర్భరంగా ఉండేదన్నారు. అలాంటి తలాక్‌ను రద్దు చేసిన ఘనత మోడిదేనన్నారు. బిజెపి అజెండా జాతీయవాదమే తప్ప ముస్లింలకు వ్యతిరేకం కాదు అని అందరిని సమానంగా చూడడమే బిజెపి లక్ష్యమన్నారు. బిజెపిపై మతం ముద్ర వేసి దేశంలోని మైనార్టీలను ప్రతిపక్షాలు రెచ్చగొడుతూ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు కృషి చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందన్నారు. పార్లమెంట్ కన్వీనర్ సాయిలోకేష్ మాట్లాడుతూ భారతీయులందరిలోను ఒకేరక్తం ఉంటుందని, కులమత ప్రస్తావనే లేదని, సమైక్య సుపరిపాలన అందించడమే బిజెపి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.సురేష్‌రాజు, తోట రామయ్య, కరుణాకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శ్వేతా అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### అర్బన్ సి.ఐ. వెంకటేశ్వర్లు



**బద్వేలు అర్బన్, ఆగస్టు 4,ప్రభాతవార్త**

ఉచిత శ్వేతా అంబులెన్స్ సేవలను బద్వేల్ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బద్వేల్ అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై కత్తి వెంకటరమణ తో పాటు పలువురు డాక్టర్స్ పేర్కొన్నారు, శుక్రవారం అర్బన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఉచిత శ్వేత అంబులెన్స్‌ను ఆయన చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కత్తి వెంకటరమణలు మాట్లాడుతూ శ్వేత అంబులెన్స్ నిర్వాహకులు ఏ.వి సుబ్బయ్య యాదవ్ మానవతా దృక్పథంతో ఉచిత అంబులెన్స్ ను ఏర్పాటు చేయడం అతని సేవ భవానికి నిదర్శనమన్నారు., వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సేవలు నిరుపేదలకు ఎంత ఉపయోగపడుతుందని పేర్కొన్నారు, అనంతరం ఏపీ పెంఛనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి, కిరణ్ హాస్పిటల్ డాక్టర్ హరి కిరణ్ , దివ్య హాస్పిటల్ డాక్టర్ క్రాంతి కుమార్, వాసుదేవా హాస్పిటల్ డాక్టర్ వాసుదేవా రెడ్డి, సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కోట సుమన్, దినేష్ ఆర్థోపెడిక్ హాస్పిటల్ డాక్టర్ వెంకట శివ దినేష్, శ్రీ చక్ర హాస్పిటల్ డాక్టర్ చక్రధర్ రెడ్డి,లు మాట్లాడుతూ శ్వేత అంబులెన్స్ యజమాని ఏ.వి సుబ్బయ్య యాదవ్ అనేక సంవత్సరాలుగా అంబులెన్స్ ద్వారా నిరుపేద ప్రజలకు అత్యవసర సమయములో వారికి ఉచిత సేవలు అందిస్తూ వారి మానవత్వాన్ని చాటుకోవడం సంతోషకరమన్నారు, అనంతరం శ్వేత అంబులెన్స్ యజమాని ఏ.వి సుబ్బయ్య యాదవ్‌ను పలువురు అభినందించారు, అనంతరం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కే వి సుబ్బారావు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షులు పూనిపర్తి అనిల్ కుమార్ రాజు డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాసికాల నారాయణ మాట్లాడుతూ ప్రతిరోజు అనేక రకాల రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని అయితే నిరుపేద కుటుంబాలలో ఏదైనా ప్రమాదాలు సంభవించినప్పుడు వారికి మెరుగైన వైద్యం కోసం బయట హాస్పిటల్ కి వెళ్లాలంటే స్తోమత లేని వారు ఎందరో ఉన్నారని నిరుపేదలకు అందుబాటులో ఉండే విధంగా శ్వేత అంబులెన్స్ ఉచిత సేవలు తీసుకురావడం సంతోషించదగ్గ విషయమన్నారు బద్వేల్ ప్రాంత ప్రజలు అవసరమైన సమయంలో శ్వేత అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు.

## నిధుల కొరతతో నాడు-నేడు కింద ఆగిన పాఠశాలలు

(మొదటి పేజీ తరువాయి)

కొంతమంది విద్యా ర్థులు ఆడుకోవడానికి వెళ్లి వాటర్ వాష్ బేసిన్లు ట్యాంకర్లను పగలగొడు తున్నారని గ్రామస్తులు వాపోయారు. పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు. కంప చెట్లు ఉండడంతో పాఠశాల తరగతి గదిలోకి విష పురుగులు వస్తాయని విద్యార్థులు తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ పాఠశాలలో 43 మంది విద్యార్థులు ఒకే గదిలో ఉండడంతో చదువుకు విద్యా బోధనకు ఆటంకాలు వస్తున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ పాఠశాలతో పాటు మండలంలోని కొండవాండ్లపల్లి. కుమ్మరపల్లి జిల్లా పరిషత్ హైస్కూలు. మరో పది పాఠశాలకు నిధులు రాక పోవడంతో మధ్యలోనే ఆగిపోయాయని విద్యార్థిని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ విషయంపై ఉపాధ్యాయురాలని వివరణ కోరగా పాఠశాలలో కొంత వరకు పనులు జరిగింది వాస్తవమేనని నిధులు లేక ఆగిపోయాయని ఆమె తెలిపారు. ఈ విషయంపై ఎంఈఓ రామకృష్ణని వివరణ కోరగా నాడు- నేడు కింద ఆ పాఠశాలకు రూ.25 లక్షలు నిధులతో పాఠశాల మరమ్మతులు పనులు చేపట్టారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల అభివృద్ధి పనుల కోసం ఆమె కూడా కొంత ఆర్థిక సాయం అందించినట్లు ఆయన చెప్పారు.

## జనసేన పార్టీలో చేరనున్న శ్రీనివాసరాజు

**రాజంపేట అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త**



రాజంపేట నియోజకవర్గానికి చెందిన యల్లటూరు శ్రీనివాసరాజు జనసేనాని పవన కళ్యాణ్‌ను శుక్రవారం కలిశారు. గత కొంత కాలంగా నియోజకవర్గంలో పర్యటిస్తున్న శ్రీనివాసరాజు జనసేన పార్టీకి చేరువయ్యారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారుల రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన శ్రీనివాసరాజు ఇంకా నాలుగేళ్లు సర్వీసు ఉన్నా ఉద్యోగానికి రాజీనామా చేశారు. పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశ యాలకు ఆకర్షితునై ఆ పార్టీలో చేరేందుకు పవన్‌కళ్యాణ్‌ను కలిసినట్లు పేర్కొన్నారు. త్వరలోనే పార్టీలో చేరనున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల్లోకి వెళ్లి పనిచేయాలని జనసేనాని సూచించినట్లు శ్రీనివాసరాజు పేర్కొన్నారు.

## సస్యరక్షణతో ఆశాజనక దిగుబడులు

### ఉద్యానశాఖ అధికారి నాగమణి

**గాలివీడు ఆగస్టు 4, ప్రభాతవార్త**



టమోటో సాగులో యాజమాన్య పద్ధ తులు సస్యరక్షణ చర్యలతో ఆశాజనక దిగుబడులు సాధించవచ్చని ఉద్యానశాఖ అధికారిణి టి.నాగమణి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఎగువగొట్టివీడు, గోరాన్ చెరువు గ్రామాల్లో రైతులకు యాజమాన్య పద్దతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ టమోటా సాగులో విత్తన శుద్ధి ఎరువుల యాజమాన్యం,సూక్ష్మ దాతు లోపాలు నివారణ, నీటి యాజమాన్యం, పంటను ఆశించే చీడపీడలు, తెగుళ్లు నివారణ పూత పిందె దశలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు వివరించారు.టమోటా పంటపై సూది పురుగు ఆశించడం వలన దిగుబడి నాణ్యత తగ్గే అవకాశం ఉంద న్నారు. దీని నివారణకు పురుగు సోకని నాణ్యమైన నారు మొక్కలను నాటు కోవాలన్నారు. ఆకుమాడు తెగులు నివారణకు కవచ్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలుపుకొని పదిహేను రోజుల వ్యవధిలో పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై రాళ్లదాడి చేయడం సరికాదు

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



బద్వేలు అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుపై టిడిపి నాయకులు రాళ్ళదాడి చేయడం సరికాదని మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ అన్నారు శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ అసలు రాష్ట్రమా.. రావణకాష్టమా.. అని తీవ్రంగా మండిపడ్డారు. పుంగనూరులో తెలుగుదేశంపార్టీఅధినేత చంద్రబాబు నాయుడు పై వైసిపి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి రాళ్లదాడి చేయించడాన్ని తీవ్రంగా మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులపై యుద్ధభేరి ప్రకటించి తెలుగుదేశం పార్టీ హయాంలో మంజూరు చేసిన సాగు, త్రాగునీటి ప్రాజెక్టులను గాలికి వదిలేసి వైసిపి పాలన ఇప్పటికి దాదాపు నాలుగున్నరేళ్ల పూర్తి కావస్తున్నా ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి కమీషన్లు దండుకొని రాయలసీమతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వనాశం చేశారని పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు పై రాళ్లదాడి చేయించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి ఈరోజు నుండి టైం దగ్గర పడిందని ఈరోజు నుండి టైం లెక్కపెట్టుకో పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి నీ జీవితంలో నీవు చేసిన అతిపెద్ద తప్పు ఇదే అయ్యేవిధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వైసిపి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో జిల్లాకు ఒక సైకో మంత్రిని తయారు చేశారని వీరికి అభివృద్ధి అంటే ఏంటో తెలియదని కేవలం ప్రశ్నించిన వారిపై దాడులు చేయించడమే వీరి పని పేర్కొన్నారు. నాలుగున్నరేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి నిల్ - అరాచకాలు ఫుల్ అని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు దాదాపు 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా ఉన్నారని ఏనాడు ఇలా ఆలోచన చేయలేదని ఒకవేళ ఇలా ఆలోచించి ఉంటె వైసిపి నాయకులు ఇక్కడ ఉండేవారా ? అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఈరోజు నుండి టైం లెక్కపెట్టుకో అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# ఘనంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్రాలయంలో రాహుకాల పూజలు



రాయచోటి టౌన్, ఆగస్టు 04ప్రభాతవార్త:

పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు క్రిష్ణయ్యస్వామి, శ్రీ భద్రకాళి అమ్మవారికి వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు పెద్ద ఎత్తు సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రాహుకాల పూజల విశిష్టత గురించి అర్చకులు భక్తులకు తెలియజేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

# సంకటహర చతుర్దశి సందర్భంగా వినాయకునికి పూజలు

రాయచోటి టౌన్, ఆగస్టు 04ప్రభాతవార్త:



రాయచోటి పట్టణంలో ప్రసిద్ధ గాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం సంకటహర చతుర్దశి సందర్భంగా వినాయకునికి సాయంత్రం 6 గంటల నుండి అభిషేకాలు నిర్వహించి వినాయకుడికి అలంకరించడం జరిగింది. అనంతరం అభిషేకాలను విచ్చేసిన భక్తులకు మల్లికార్జున స్వామి తీర్థప్రసాదాలు అందజేశారని ఆలయ ఛైర్మెన్ పోలం రెడ్డి విజయమ్మ, కమిటీ సభ్యులు నాగభూషణం, సురేష్, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డిలు తెలిపారు.

# ఆటో బైక్ ఢీ... ఇరువురికి గాయాలు



గాలివీడు ఆగస్టు 4, ప్రభాతవార్త

ఆటో బైక్ ఢీకొని ఇరువురికి గాయా లైన ఘటన మండలకేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు శుక్రవారం ఉదయం గాలివీడు నుండి గోరాన్ చెరువుకు బేల్దారి పనుల నిమిత్తం కూలీలతో వెళుతున్న ఆటో కేకే వాటర్ ప్లాంట్ సమీపానికి రాగానే కుక్క పిల్ల అడ్డురావడంతో ఆటో అదుపుతప్పింది.ఇదేక్రమంలో కుక్కపిల్ల దిశ మార్చుకుని గోపనపల్లె వైపు నుండి గాలివీడుకు వస్తున్న ద్విచక్రవాహనం వైపు వెళ్లింది.దీంతో అదుపు తప్పిన ద్విచక్రవాహనం ఆటో పరస్పరం ఢీకొనడంతో గాలివీడు వాసి ఆటో డ్రైవర్ తిమ్మరాజు(44),గోపనపల్లెకు చెందిన ద్విచక్రవాహనం చోదకుడు షఫీ(46) తీవ్రంగా గాయపడ్డారు.కుక్కపిల్ల మాత్రం అక్కడికక్కడే మృతి చెందింది.వెంటనే స్థానికులు 108 కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రులను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారిలో ద్విచక్రవాహన చోదకుడు షఫీ ని మెరుగైన వైద్యం కోసం కడపకు తరలించినట్లు సమాచారం.

# స్టార్ మిస్ ఇండియా ఇంటెలిజెన్స్ 2023 విజేతగా రాజంపేట యువతి ధనుషసాయి

రాజంపేట అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త



రాజంపేటకు చెందిన వక్కలగడ్డ విష్ణుచౌదరి, ఉత్తరల కుమార్తె వక్కలగడ్డ ధనుషసాయి దుర్గచౌదరి స్టార్ మిస్ ఇండియా ఇంటెలిజెన్స్ 2023 విజేతగా నిలిచింది. రాజస్తాన్‌లో జరిగిన ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుండి పాల్గొన్న ఎంతో మంది యువతులను కాదని ధనుష సాయి ప్రతిభ చూపి విజేతగా నిలిచారు. విజేతగా నిలిచిన ధనుష సాయిని అన్నమయ్య జిల్లా కాకతీయ సేవాసమితి అధ్యక్షుడు గొల్లపూటి శివనారాయణచౌదరి, కువైట్ కాకతీయ కమ్మ సేవాసమితి సంఘం శుక్రవారం అభినందించి సత్కరించింది.

# రాష్ట్ర చరిత్రలో ఉద్యాన కళాశాల ఒక మకుటం

### ముఖ్యమంత్రి సలహాదారు, ఉద్యాన సలహాదరు ప్రసాద్‌రెడ్డి



రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త

రాష్ట్ర చరిత్రలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైల్వేకోడూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ ఉద్యాన కళాశాలను ఏర్పాటు గర్వకారణమని రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు, ఉద్యాన కళాశాల సలహదారు సంబటూరు ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వేకోడూరు పట్టణం లోని రైతుభరోసా కేంద్రం, రైతు ల్యాబ్, హార్టికల్చర్ కళాశాల తదితర కేంద్రాలను ముఖ్యమంత్రి, ఉద్యాన సలహాదారు ప్రసాద్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర చరిత్రలో ఇంతటి ఉద్యాన పరిశోధన కేంద్రాన్ని చూడలేదని, ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు వైఎస్ఆర్ ఉద్యాన కళాశాల ఎంతో పనిచేస్తున్నదని, ఇక్కడ పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, ఉద్యాన కళాశాల విద్యార్థులు అద్భుతంగా పనిచేస్తున్నారని ఈ సందర్భంగా తనను ఆహ్వానించిన అన్నమయ్య వ్యవసాయ సలహమండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డికి రుణపడి ఉంటానని అన్నారు. ముఖ్యమంత్రి అనంతరాజుపేటలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రైతుల ఆశయాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యాన కళాశాల శాస్త్రవేత్తలు రూత్, స్వరాజ్యలక్ష్మీ, పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డిలు సంబటూరు ప్రసాద్‌రెడ్డిని గజమాలతోను, మెమెంటోతోను ఘనంగా సన్మానించారు.

# విద్యార్థిని చితకబాదిన అధ్యాపకుడి పై చర్యలు తీసుకోవాలి

### ఎన్ఎస్‌యుఐ డిమాండు

పీలేరు, ఆగస్టు 4 ప్రభాతవార్తః



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హైస్కూల్ ఒకే చోట ఉన్న క్రమంలో గ్రౌండ్‌లో 8వ తరగతి విద్యార్థి రయాన్ ఆడుకుంటూ కళాశాల గోడపై రాయివేడయంతో అది గమనించిన కళాశాల తెలుగు అధ్యాపకులు మురళి కళాశాల పిల్లల్ని పంపి విద్యార్థిని తీసుకువచ్చి రూములో చితకబాదడంతో విద్యార్థి కింద పడిపోయాడు. హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించి వెంటిలేటర్‌పై ఆక్సిజన్ అందించారు. అనంతరం విద్యార్థి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా వారు కళాశాలకు వెళ్లి ప్రిన్సిపాల్‌ను అడుగగా సరైన సమాధానం లేకపోవడంతో తల్లిదండ్రులు విద్యార్థి యువజన సంఘాల నాయకులతో కలిసి రోడ్డు పైకి వచ్చి విద్యార్థులతో ఆందోళన చేపట్టారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తల్లిదండ్రులకు విద్యార్థి నాయకులకు కళాశాల యాజమాన్యానికి నచ్చచెప్పి రోడ్డుపై బైటాయించిన వారిని విరమించారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన నాయకులు ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ, వెంకటేష్, శ్రీకాంత్, సంతప్ మాట్లాడుతూ తెలుగు అధ్యాపకులు మురళీని సస్పెండ్ చేయాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈవిషయమై ప్రిన్సిపాల్ స్పందిస్తూ ఆర్జేడీ కి ఉన్నత అధికారులకు అతనిపై నివేదిక పంపుతామని తెలియజేశారు.

# మణిపూర్ అరాచకాలను వ్యతిరేకిస్తూ ముస్లిం సోదరుల ర్యాలీ

పులివెందుల, ఆగస్టు 4, ప్రభాతవార్త :



ర్యాలీ చేస్తున్న ముస్లిం సోదరులు

మణిపూర్‌లో జరుగుతున్న అరాచకాలను వ్యతిరేకిస్తూ పులివెందుల పట్టణంలో ముస్లిం సోదరులు శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. హింసకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని ముస్లిం కమ్యూనిటీ ముక్తి కలీముల్లా, మౌలానా అబ్దుల్ కలాం, మౌలానా ముఖిద్, మౌలానా అబ్దుల్ రహీం, మైనార్టి నాయకులు తదితరులు ర్యాలీ నిర్వహించారు. కడప రోడ్డులోని మసీదు నుండి పూలంగళ్ల మీదుగా పాత గండిరెడ్డి ఆసుపత్రి మీదుగా తహసీల్దారు కార్యాలయం వరకు చేరుకుని అక్కడ డిప్యూటీ తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించారు.

# మంచినీటి బోరు మరమ్మత్తులు చేపట్టిన సర్పంచ్ యనమల సుధాకర్

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 04ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న సచివాలయం-2 దగ్గర నుండి 4 వీధులకు మంచినీటి సరఫరా చేసే బోరు చెడిపోవడం జరిగింది. విషయాన్ని పోరుమామిళ్ళ మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి అతి తక్కువ వ్యవధిలోనే శుక్రవారం ఎండను కూడా లెక్కచేయకుండా దగ్గరుండి పర్యవేక్షిస్తూ బోరు మరమ్మతులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా యనమల సుధాకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని, వచ్చిన వెంటనే సత్వరమే పరిష్కరించే విధంగా కృసి చేస్తామన్నారు.

# అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాలకు మేలు జరుగుతుంది

### - బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

పోరుమామిళ్ళరూరల్, ఆగస్టు 04ప్రభాతవార్త:



పోరుమామిళ్ళ మండలం లోని చల్ల గిరెగల పంచాయతీ కృష్ణంపల్లె గ్రామంలో 2024 తెలుగుదేశం అధికారంలోకి వస్తే మహాశక్తి ద్వారా అందించే పథకాలను ప్రజలకు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వివరించారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం మాట్లాడు తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి4 వచ్చిన వెంటనే మహాశక్తి ద్వారా అందించే పథకాలు అందిస్తారని కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిపిస్తే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొండా రామకృష్ణారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి : తులసిరెడ్డి

వేంపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త :



పులివెందుల నియోజకవర్గంలో, కడప జిల్లాలో, రాయలసీమలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. కానీ అభివృద్ధి అంతా వైకాపా, టీడీపీలు చేసినట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పులివెందులకు జేఎన్‌టీయూ, అంతర్జాతీయ పశుపరిశోధనా కేంద్రం, భూగర్భ డ్రైనేజి, ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీ, పైడిపాలెం, గండికోట రిజర్వాయర్లు, సీబీఆర్ ఎత్తిపోతల, లింగాల కెనాల్, పీబీసీ ఆధునికీకరణ, తదితర పనులు జరిగాయని తెలిపారు. గండికోట రిజర్వాయరుకు కృష్ణా జలాలు, వెలిగల్లు.. ఇవన్నీ కాంగ్రెస్ పాలనలోనే జరిగాయన్నారు. వైకాపా, టీడీపీ పార్టీలు రెండూ రాష్ట్రానికి పట్టిన రాహు, కేతువులన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్ప రాష్ట్రం బాగుపడదని తెలిపారు.

# బిజెపితోనే మైనార్టీల అభివృద్ధి

### రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ



రాయచోటి, ఆగస్టు 4, ప్రభాతవార్త :

మైనార్టిలకు కల్లి బొల్లి మాటలతో మోసం చేస్తున్న ప్రస్తుత ప్రభుత్వం విదానాన్ని ఎండగట్టాలని మైనార్టిలకు పిలుపు నిస్తున్నాం అని బారతీయ జనతా పార్టి రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు షేక్ బాజీ. అన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో భాజపా కార్యాలయం నందు భారతీయ జనతా పార్టీ శ్రేణులతో కలిసి వారు మీడియా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కేంద్రం నుంచి మైనార్టిలకు సంక్షేమం గురించి వారికీ జరుగుతున్న అన్యాయాల గురుంచి ముస్లిం మైనార్టీలను చైతన్య వంతులను చేసేందుకే రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురెందేశ్వరి ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించడం జరుగుతుందన్నారు .మతాల పేరుతో చేస్తున్నటువంటి రాజకీయాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మైనార్టిలను బయపట్టేటువంటి రాజకీయాలు జరుగుతున్నయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టిల కోసం ఎటువంటి సక్షేమం అమలు చేయడం లేదని వారు దుయ్య బట్టారు .దుఖాన్..మఖాన్, దుల్హాన్ పథకం తో పాటు విదేశి విద్యను కుడా గాలిలో కలిసి పోయ్యేలా ఈ ప్రభుత్వం చేసిందని వారు మండిపడ్డారు. మైనార్టిలను మైనార్టీల గానే చూడాలే తప్ప అతను ఆ పార్టీ ఇతను ఈ పార్టీ అని రాజకీయ వివక్ష చూపిస్తూ వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు విమర్శించారు.

# లారీని ఢీకొన్న ఆటో మహిళకు తీవ్రగాయాలు

పుల్లంపేట, ఆగస్టు 4 ప్రభాతవార్త



పుల్లంపేట మండలం సీతారాజంపేట నేషనల్ హైవేలో శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో నిలబడి ఉన్న లారీని వెనుకవైపు నుంచి ఆటో ఢీకొనడం జరిగింది. ఈ ప్రమాదంలో ఆటో పూర్తిగా దెబ్బతింది. అందులో ఉన్న పలువురు ప్రయాణికులకు తీవ్రగాయాలు కాగా రెడ్డిపల్లెకు చెందిన మహిళ అపస్మారక స్థితి లోకి వెళ్లిపోయినట్లు అక్కడున్నవారు తెలిపారు. ఆగి ఉన్న లారీని వెనుకనుంచి వచ్చి ఆటో ఢీకొనడంపై ప్రత్యక్ష సాక్షులు ఆటో డ్రైవర్‌ను విమర్శిస్తున్నారు. టీ తాగేందుకు రోడ్డుకు పక్కగా నిలబెట్టి ఉన్న కుడివైపున పోవాల్సింది పోయి లారీ వెనుక ఢీకొనడంతో అసలు నడిపింది డ్రైవరేనా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పుల్లంపేటలో ఆటోలు ఎవరంటే వారు నడపడం వల్ల ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆప్రాంత వాసులు పేర్కొంటున్నారు. ఈప్రమాదంలో అపస్మారకస్థితిలోకి వెళ్లిన మహిళను ప్రైవేటు వాహనంలో అక్కడున్నవారు ఆసుపత్రికి తరలించారు. పుల్లంపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి వెళ్లారు.

# రైల్వేకోడూరు సిఐగా మధుసూదన్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గంలో గత కొన్ని నెలలుగా సిఐ లేకపోవడంతో ప్రజలు పలు విజ్ఞప్తులను అందజేయడానికి ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎట్టకేలకు శుక్రవారం సిఐగా మధుసూదన్‌రెడ్డి నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు చోటు ఇస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా 3 మండలాల్లో అవినీతి అక్రమాలను ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఈనెల 9న రాజంపేటకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాక

### రాజంపేట - కోడూరు నియోజకవర్గాల సమీక్ష

రాజంపేట అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఈనెల 9న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి రాజంపేటకు రానున్నారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల అభివృద్ధిపై సమీక్ష సమావేశం ఇన్‌ఛార్జి మంత్రి అధ్యక్షతన జరుగుతుందని, 2 నియోజకవర్గాల అధికారులకు గురువారం అధికారిక సమాచారం అందింది. ఉదయం 10.30 గంటల నుంచి ఒంటిగంట వరకు రైల్వేకోడూరు నియోజకవర్గ సమావేశం, 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రాజంపేట నియోజకవర్గ సమావేశం జరుగుతుందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్ని శాఖల అధికారులకు సర్క్యులర్‌ను జారీ చేశారు. అభివృద్ధి నివేదికలతో హాజరు కావాలని అధికారులను ఆదేశించారు. వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ స్థాయిలో మొదటి సమీక్ష సమావేశాన్ని ఇన్‌ఛార్జి మంత్రి నిర్వహిస్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. కలెక్టర్ ఆదేశాలతో అధికారులు ప్రగతి నివేదికలు సిద్ధం చేసుకునే పనిలో పడ్డారు.

# ఓటరు వెరిఫికేషన్‌పై తహశిల్దారును కలిసిన బత్యాల



నందలూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు గురువారం నందలూరు మండలం తహశిల్దారును కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఓటరు వెరిఫికేషన్‌పై ఎన్నికల కమిషన్ ఇచ్చిన గడువుల్లో ఫామ్-6, 7, 8 లపై ప్రతి ఇంటిలో ఓటరు వెరిఫికేషన్ చేసి మా బిఎల్ఎలు ఇచ్చిన అప్లికేషన్లను(డాటాను) మీరు బిఎల్ఓల ద్వారా పరిశీలించుకొని త్వరితగతిన పూర్తి చేయాలని ఈ వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే 2022 నవంబరులో కూడా మేము మీకు ప్రతి ఇంటికి తిరిగి కొత్తఓటు నమోదుకు తాము 6 ద్వారా, చనిపోయినవారిని, ఊరు వదలి వెళ్లిపోయినవారిని, ఒకేవ్యక్తికి 2 ఓట్లు ఉండడాన్ని తొలగించడానికి ఫామ్-7 ద్వారా, ఓటును ఒకరి దగ్గర నుండి మరొక ప్రాంతానికి (బూత్‌కి) మార్చుకోవడానికి ఫామ్-8 ద్వారా ఆన్‌లైన్‌లో, మామూలుగా కూడా మీకు అప్లికేషన్ అందజేశామని, కాని పూర్తిస్థాయిలో పనిచేయలేదని, 60శాతం ఓట్లు మాత్రమే ఎక్కించడం, కేవలం 20 శాతం ఓట్లు తీసివేయడం జరిగాయని తెలిపారు. అలాగే ఓట్లు ఒకవ్యక్తి 4 ఓట్లు నమోదు ఉన్నాయని, ఇలా 2సార్లు ఉన్న ఓట్లు తొలగించాలని అన్నారు.కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, ఇంకా పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను తీర్చుటకే గడప గడప కార్యక్రమం : ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



మైదుకూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త :

ప్రజల సమస్యలను తీర్చుట కొరకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి అన్నారు. మైదుకూరు మండలం గంజికుంట సచివాలయ పరిధిలోని ఉత్సలవరం, బొంచన పల్లి గ్రామాలలో ఎమ్మెల్యే, వైయస్సార్సీపీ సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి పాల్గొన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరు గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. టిడిపి ప్రభుత్వానికి వైసీపీ ప్రభుత్వానికి గల తేడాను ప్రజలకు వివరించారు. జగన్ ఏర్పాటుచేసిన సచివాలయం, వాలం టరీ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన వచ్చిందన్నారు. గ్రామాలలో తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఉచ్చలవరంలో గ్రామంలో రైలు క్రింద పడి ఎన్నెముక దెబ్బతిని మంచానికే పరిమితమైన చెర్లోపల్లి నాగరాజును పరామర్శించి ఆయనకు మందుల ఖర్చుకు గాను పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణ రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ ఊటుకూరు రఘురామిరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ మూలే సుధాకర్ రెడ్డి, గంజికుంట మాజీ సర్పంచ్ లెక్కల శివారెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు పల్లపోతుల కిరణ్మయి, అట్లూరు సుబ్బారెడ్డి, మండల రెవిన్యూ ఆదికారి అనురాధ, వ్యవసాయ ఆదికారి లక్ష్మి ప్రసన్న,ఎంపీడీఓ రమణారెడ్డి ఎం.ఈ.ఓ పద్మలత, అధికారులు తదితర వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# చంద్రబాబుపై రాళ్లదాడి ప్రభుత్వ ఆరాచకాలకు పరాకాష్ట

### టిడిపి ఇన్‌చార్జి జి.వి. ప్రవీణ్‌కుమార్ రెడ్డి



ప్రొద్దుటూరు, ఆగస్టు 4, ప్రభాతవార్త :

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పై పుంగనూరులో జరిగిన రాళ్లదాడిని నిరసిస్తూ స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీడీపీ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులురోడ్డుపై బైఠాయించి సీఎం డౌన్ డౌన్ అరాచక ప్రభుత్వం దిగిపోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ పులివెందుల కన్నా పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అరాచకాలు విరిగిపోయాయని విమర్శించారు చంద్రబాబుపై దాడిని ఏమైనా చర్యగా ఆయన అభిప్రాయపడ్డారు ఇలాంటి దాడులకు టిడిపి శ్రేణులు గట్టిగా ఎదుర్కొంటామని ఆయన పేర్కొన్నారు ఇలాంటి అరాచక ప్రభుత్వం దిగిపోయే రోజులు దగ్గర పడ్డాయని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి ఆ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్ రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



వేంపల్లె, ఆగస్టు 4, ప్రభాతవార్త :

మొక్కలు నాటి సంరక్షించడం అందరి బాధ్యత అని ట్రిపుల్‌ఐటీ డైరెక్టరు కసిరెడ్డి సంధ్యారాణి, డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు అన్నారు. శుక్రవారం ఆర్.కె.వ్యాలీ ట్రిపుల్‌ఐటీ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. మొక్కలకు నీరు పోసి వాటి ఆవశ్యకత గురించి పిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు మనుషులతో సమానమని, అవి మనకు ప్రాణవాయువును అందిస్తామని తెలిపారు. జీవకోటికి ప్రాణవాయువు అందించి వాటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్య నియంత్రణకు, పర్యావరణ సమతుల్యానికి మొక్కలు తప్పనిసరిగా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి, సర్పంచి చలపతి, ఏపీడీ సుబ్బారెడ్డి, ఏపీవో చంద్రశేఖర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు టీచర్ల సమస్యలు పరిష్కరించండి



ప్రభుత్వ సలహాదారు సజ్జలకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

పులివెందుల రూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త :

ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలోనే మొదటిసారిగా కాంట్రాక్టు వ్యవస్థను ప్రవేశపెట్టారని వైఎస్ఆర్ గురుకుల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బండ్లపల్లె నజీరుల్లా పేర్కొన్నారు. అప్పటి నుండి ఐదేళ్లు పూర్తి చేసిన వారి సర్వీసులను రెగ్యులర్ చేస్తామన్న నిబంధనలతో నియామకాలు చేపట్టారన్నారు. 2007లో దివంగత వైఎస్ఆర్ ఆధ్వర్యంలో గురుకులాల్లోని కాంట్రాక్టు టీచర్లను రెగ్యులర్ చేశారన్నారు. ఆ తరువాత ఏళ్లు గడుస్తున్నా రెగ్యులర్ చేయకుండా విస్మరించారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తమ వ్యథలు తీసుకుని రెగ్యులర్ చేయించాలని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామక్రిష్ణారెడ్డిని పలువురు కాంట్రాక్టు టీచర్లు కలిసి వినతిపత్రం సమర్పించారు.